ప్రభాత
# కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 08 డిసెంబర్ 2025

## తాసిల్దార్ కార్యాలయానికి మోక్షం ఎప్పుడు?

**తంబళ్లపల్లె డిసెంబర్ 7 ప్రభాతవార్త ః**



తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం పిచ్చి మొక్కలు పెరిగి అటవీ ప్రాంతాన్ని తలపిస్తూ అందులో పాములు సంచరిస్తున్నాయి. నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన తాసిల్దార్ కార్యాలయం గత నాలుగు సంవత్సరాలుగా పైపెచ్చులూడి తరచూ ప్రమాదాలు జరిగేవి. ఈ సమస్యతో గత ఏడాది తాసిల్దార్ కార్యాలయాన్ని తాత్కాలికంగా పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ కు మార్చారు. అయితే తాసిల్దార్ కార్యాలయం సుదూర ప్రాంతంలో ఉండడంతో అధికారులకు సౌకర్యవంతంగా ఉంది కానీ రైతులు, విద్యార్థులు, ప్రజలకు అందుబాటు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి నియోజకవర్గ కేంద్రమైన తంబళ్లపల్లెలో తహసిల్దార్ కార్యాలయం నిర్మాణానికి చొరవ చూపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## అలరించిన నృత్యాలు..

**కడప కార్పొరేషన్ డిసెంబర్ 7 ప్రభాతవార్త:**

ఆహ్లాదరకమైన వాతావరణంలో చల్లని గాలి వేళలో పాలకొండల దగ్గర కడప శిల్పారామంలో సాంస్కృతిక కళావేదిక పైన పద్మాకర్ సహకారంతో కడప నగరానికి చెందిన సాయిరాం ఇంగ్లీష్ మీడియం విద్యార్థి విద్యార్థులచే శాస్త్రీయ నృత్యాలు పల్లె జానపదాలు, సినీ నృత్యాలతో ప్రేక్షకును అలరించినాయి. రామ్మా చిలకమ్మా, రాను బొంబాయికి రాను, గొబ్బియాలో గొబ్బియాలో ఒంటి పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శిల్పారామం పరిపాలన అధికారి పరిపాలన అధికారి ఎస్. కృష్ణ ప్రసాద్ పర్యవేక్షించారు.




# పొంగి పొర్లుతున్న వాగులు... వంకలు...నదులు

### చెరువులు మేడంతో అన్నదాతల్లో ఆనందం... చెయ్యురు, గుంజన,పెన్నా నదులకు వరద





**రాజంపేట డిసెంబర్ 7 ప్రభాతవార్త**

రాజంపేట,రైల్వే కోడూరు నియోజకవర్గాలలోని తొమ్మిది మండలాల్లో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. గుంజనా, చెయ్యరు, పెన్నా నదులలో కూడా ప్రవాహం కొనసాగుతోంది.చాలావరకు చెరువులు నిండి పొంగి ప్రవహిస్తున్నాయి. అలుగులు పారుతుండడంతో అన్నదాతల్లో ఆనందం వ్యక్తమవుతోంది. చేయ్యేరు నదికి శుక్రవారం కూడా 1700 క్యూసెక్కుల వరద నీరు వస్తూనే ఉంది. గుంజన నదికి కూడా 1000 క్యూసెక్కులు పైబడి వరద వస్తుంది. రైల్వే కోడూరు, చిట్వేలి, పెనగలూరు మండలాల రైతులు గుంజన ప్రవాహంతో ఆనందం వ్యక్తమోతోంది. జిల్లాలోని అతి పెద్ద చెరువులలో ఒకటైన రాజంపేట పట్టణ ప్రజల కల్ప కరువు పోలి చెరువు నిండిపోయింది. ఈ చెరువు కింద అధికారికంగా, అధికారికంగా 2000 ఎకరాల ఆయకట్టు ఉంది. అంతేకాకుండా వెనగలూరు మండలం సగం గ్రామాలకు చెరువు నిండడం కారణంగా భూగర్భ జలాలు సమృద్ధిగా ఉంటాయి. ఆ మండలంలోని చక్రం పేట, పొందలూరు, గోవిందం పల్లె వాటి పరిసర గ్రామాలలో వ్యవసాయానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అయితే రాజంపేట పట్టణానికి ఆనుకునే ఉన్న పొలాలు సాగు చేయడం లేకపోవడంతో చెరువులో నీరు ఎక్కువ కాలం నిలువ ఉంటుంది. ఇందువల్ల రాజంపేట పట్టణం, పరిసర ప్రాంతాలలో భూగర్భ జలాలు సమృద్ధిగా ఉంటాయి. ఇందువల్ల రాజంపేట పరిసర ప్రాంతాలలో నీటికీ సమస్య ఉండదు. ఎంత వేసవి వచ్చినప్పటికీ ఇక్కడ నీటి సమస్య రాదు. అదేవిధంగా రాజంపేట, నందలూరు, పెనగలూరు మండలాల మీదుగా చెయ్యేరు ప్రవహిస్తోంది. కాబట్టి ఇక్కడ వేసవి కాలంలో కూడా నీటి సమస్యలు ఉండవు. ఇప్పుడు రాజంపేను జిల్లా కేంద్రం చేయడానికి ఎంతో అనుకూలంగా ఉంటుంది. పూర్వం రాజ్యాలు, నగరాలు, విశ్వవిద్యాలయాలు, ప్రజావాసాలు నీటి వనరులు ఉన్న చోట మాత్రమే ఏర్పడేవి. ఎప్పటికైనా నీరు ఉన్నచోటే జనావాసాలు ఉండాలి. లేకుంటే దూర ప్రాంతాల నుంచి నీటి వసతిని కృత్రిమంగా ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. ఎక్కడైనా ఏ సమస్య వచ్చినా, పైపులైన్లు పగిలిపోయినా కొంతకాలం పాటు అక్కడి జనాలకు నీటి తిప్పలు తప్పవు. పోలి చెరువు నిండగానే చెరువు తూములు బిగిస్తారు. పైనుంచి వచ్చే నీటిని చక్రాల మడుగు వైపు మళ్ళించారు. ఇప్పటికే చక్రాల మడుగులో వరద నీరు ప్రవహిస్తోంది. పోలి చెరువు నిండగానే చక్రాలమడుగు ప్రవాహం భారీ అవుతుంది.



నిండుకుండలా ఒంటిమిట్ట చెరువు

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై పోలీసుల విస్తృత దాడులు

- గంజాయి, మత్తు మాత్రల అక్రమ విక్రయాలపై దాడులు
- 23.5 కిలోలు గంజాయి, 1620 మత్తు కలిగించే మాత్రలు స్వాధీనం
- 9 మంది అరెస్ట్, మోటారు వాహన చట్టం ఉల్లంఘించిన 6527 కేసులు
- రూ.16,16,515 జరిమానా
- చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు
- నవంబరు నెలలో చేపట్టిన దాడులు వెల్లడించిన జిల్లా ఎస్పీ

**కడప క్రైం, డిసెంబరు 7, ప్రభాతవార్త:**




చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ హెచ్చరించారు. జిల్లాలో నవంబరు నెలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై జిల్లా పోలీసు శాఖ జరిపిన దాడుల వివరాలను జిల్లా ఎస్పీ వివరించారు. గంజాయి విక్రయాలపై విస్తృత దాడులు, గంజాయి విక్రయాలపై విస్తృత దాడులు నిర్వహించి 23.5 కిలోల గంజాయి, 1620 మత్తు కలిగించే మాత్రలు స్వాధీనం చేసుకొని 9 మందిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు.

### గంజాయి, మత్తు పదార్థాల వినియోగంపై డ్రోన్ కెమెరాలతో పహారా.

కడప నగరంతో పాటు జిల్లాలోని అన్ని పట్టణాల్లోని పాడుబడ్డ భవనాలు, బహిరంగ ప్రదేశాలు, ఇతర గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సేవించేందుకు అవకాశం ఉన్న 180 ప్రదేశాలను (హాట్‌స్పాట్స్) గుర్తించి అత్యాధునిక డ్రోన్ కెమెరాల ద్వారా ఈగల్, నార్కోటిక్ కంట్రోల్ సెల్, పోలీసు అధికారులు సంయుక్తంగా నిఘా ఉంచుతూ దాడులు చేస్తున్నారు. స్కూళ్లు, కళాశాలలో 11 విద్యా సంస్థల్లో గంజాయి, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నివారణ.. నిఘా.. నియంత్రణ అనే లక్ష్యంతో చర్యలుచేపట్టారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాలు లేదా గంజాయి గురించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబరు 1972కు తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇస్తున్నారు.

### క్రికెట్ బెట్టింగ్, మట్కా, గ్యాంబ్లింగ్‌పై ముమ్మర దాడులు

జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న 8 మందిని అరెస్టు చేసి రూ.16,84,400 స్వాధీనం చేసుకోవడం జరిగింది. జూదమాడుతున్న మొత్తం 222 మందిని అరెస్టు చేసి రూ.593,150 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. మట్కా నిర్వాహకులపై దాడులు చేసి మొత్తం 19 మందిని అరెస్టు చేసి రూ.64,520 నగదు స్వాధీనం చేసుకున్నారు. కోడిపందేలు ఆడుతున్న 10 మందిని అరెస్టు చేసి రూ.6500 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

### చట్టవ్యతిరేక కార్యకలాపాలు మరియు నేరాల అడ్డుకట్టకు ముందస్తు చర్యలు

చట్టవ్యతిరేక కార్యకలాపాలు మరియు నేరాల అడ్డుకట్టకు ముందస్తు చర్యల్లో భాగంగా రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగ్లర్లు, అనుమానితులు, పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. జిల్లాలోని 5 పోలీసు సబ్ డివిజన్లలో 580 మందికి కౌన్సెలింగ్ నిర్వహించారు.

జిల్లాలోని 5 సబ్ డివిజన్లలో నవంబరు నెలలో మైనర్ డ్రైవింగ్ చేస్తున్న 200 మంది పిల్లలు, వారి ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని తల్లిదండ్రులకు పోలీసు అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు. మరోసారి మైనర్లకు వాహనాలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారికి హెల్మెట్ దారులపై అవగాహన కల్పిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన 81 మందిపై కేసులు నమోదు చేసి రూ.93,585 జరిమానా విధించడం జరిగింది. కంపెనీ ఫిట్టెడ్ సైలెన్సర్లను తీసివేసి అధిక శబ్దాలు చేస్తూ తిరుగుతున్న ద్విచక్ర వాహనాలకు చెందిన 100కు పైగా సైలెన్సర్లను రోడ్డు రోలర్ ద్వారా ధ్వంసం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై పోలీసు సిబ్బంది గస్తీ తిరుగుతూ ముమ్మర దాడులు నిర్వహించి 354 మందిపై కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 149 మందిపై కేసులు నమోదు చేశారు. మోటారు వాహన చట్టం (ఎంవీ యాక్ట్) ఉల్లంఘించిన వాహనదారులకు 6527 కేసులు నమోదు చేసి రూ.16,16,515 జరిమానా విధించడం జరిగింది. జిల్లాలో ఎక్కడైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిగినట్లు గుర్తిస్తే ప్రజలు వెంటనే డయల్ 112కు సమాచారమివ్వాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ సూచించారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# రాజంపేట జిల్లా కేంద్రానికి అన్ని రాజకీయ పార్టీలు జై

- ప్రజా ఉద్యమానికి శత్రుశేషం లేదు
- రెండో రోజు రిలే దీక్షలకు వైసిపి కూడా మద్దతు




మన్రి రవి రిలే దీక్షలకు మద్దతు పలికిన ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి




రైల్వే స్టేషన్ రోడ్లు జిల్లా కేంద్రం చేయాలని చర్చిలో మద్దతు తెలుపుతున్న క్రైస్తవ సోదరులు

**రాజంపేట డిసెంబర్7 ప్రభాతవార్త**

రాజంపేట జిల్లా కేంద్రం కావాలని డిమాండ్తో జరుగుతున్న జేఏసీ ఉద్యమానికి శత్రుశేషం లేకుండా పోయింది. అధికారంలో ఉన్న సమయంలో ప్రజాఉద్యమాన్నీ ఖాతరు చేయని వైసిపి నేతలు తాజాగా ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు. రాజంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చేపట్టిన జిల్లా కేంద్రం రిలే దీక్షల ఉద్యమానికి రెండో రోజు ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి మద్దతు పలికి దీక్షలో కూర్చున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఆయన మద్దతుతో వైసిపి శ్రేణులన్నీ దాదాపు ఉద్యమంలోకి వచ్చినట్లే. ఆదివారం జేఏసీ ఉద్యమంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా తెల్లవారుజామునే ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో వాకర్లు, సీనియర్ సిటిజెన్లు, విశ్రాంత ప్రిన్సిపల్ నెట్టెం శ్రీరాములు నాయుడు మద్దతు పలికారు. రాయచోటి వద్దు, రాజంపేట ముద్దు అంటూ నినాదాలు చేశారు. మరోవైపు జెఏసి చేపట్టిన ఆందోళనలో భాగంగా ఆర్ఎస్ రోడ్డు లోని చర్చిలో క్రైస్తవ సోదరులు పెద్ద ఎత్తున హాజరై రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని నినాదాలు చేశారు. జేఏసీ ఉద్యమానికి తమ వంతు మద్దతు ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. మూడు నియోజకవర్గాలతో జిల్లా కేంద్రం రాయచోటిపై గెజిట్ ప్రకటించిన ప్రభుత్వం ఇకనైనా పునరాలోచించాలని జేఏసీ ఉద్యమ నేతలు డిమాండ్ చేశారు. ప్రజాభిప్రాయానికి 20 రోజులు మాత్రమే ఉందని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. లేదంటే ఉద్యమం తీవ్రం చేస్తామని హెచ్చరిస్తున్నారు. రాజంపేట నియోజవర్గంలో అన్ని రాజకీయ పక్షాలు ఏకతాటిపైకి రావడంతో ఉద్యమం నేటి నుంచి మరింత తీవ్ర రూపం దాల్చనుంది. రోజురోజుకు ఉద్యమంలోకి ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్న నేపథ్యంలో నేతలు ఏమాత్రం ఉదాసీనతగా వ్యవహరించినా ఉద్యమం ప్రజల చేతుల్లోకి వెళ్లే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేవలం రాజంపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులే జిల్లా కేంద్రం చేయాలని కదంతుక్కడంతో ఆర్ఓబి ప్రతిధ్వనించింది. ప్రైవేట్ విద్యాసంస్థలన్నీ బంద్ పాటించి ఉద్యమంలోకి రంగ ప్రవేశం చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్తో పట్టణంలోని విద్యాసంస్థలన్నీ విద్యార్థులతో మెగా ర్యాలీని, ప్రదర్శనను నిర్వహించనున్నట్లు తెలిసింది. తాజాగా ఆదివారం పలువురు సాఫ్ట్వేర్ ఇంజనీర్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిసి రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని కోరారు. ప్రస్తుతం మూడు నియోజకవర్గాలతో జిల్లా కేంద్రం ఏర్పడిన నేపథ్యంలో అటు రైల్వేకోడూరుకు రాయచోటికి మధ్యలో రాజంపేట ఉందని అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయని సీఎంకు వివరించినట్లు సమాచారం.

## వాసవి క్లబ్ ,ఉత్తమ ప్రెసిడెంట్ అవార్డు అందుకున్న మోటపోతల శివకుమార్

**బద్వేల్ అర్బన్, డిసెంబర్ 07 ,ప్రభాతవార్త :**

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ కాన్ఫరెన్స్ 2025 ఉమ్మడి కడప జిల్లా సమావేశం ఆదివారం బ్రహ్మంగారిమఠంలో శ్రీ వీర బ్రహ్మేంద్ర డీక్సన్ 2025 సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా 2025 వ సంవత్సరంనకు గాను ఉత్తమ ప్రెసిడెంట్ అవార్డు ను వాసవి క్లబ్ పోరుమామిళ్ల మోటపోతుల శివకుమార్ ఉత్తమ ప్రెసిడెంట్ గా అవార్డు అందుకున్నారు. ఉత్తమ సెక్రటరీగా గంగిశెట్టి. పవన్ కుమార్ ,ఉత్తమ ట్రెజరర్ గా. దేవతి. పద్మనాభయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల వాసవి క్లబ్ ప్రెసిడెంట్ శివకుమార్ మాట్లాడుతూ.కడప జిల్లా వీ2ఒ 6ఏ గవర్నర్ .ముచర్ల. రాధా కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కార్యక్రమంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమమునకు జిల్లా వాసవియన్లు, ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, ట్రెజరర్ లు, జోన్ చైర్ పర్సన్స్, రీజనల్ చైర్ పర్సన్స్, డిస్టిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ, డిస్టిక్ క్యాబినెట్ ట్రెజరర్, ఐఇసి ఆఫీసర్స్, డిక్సన్ అబ్జర్వర్ పవిత్ర శ్రీనివాసులు, ముఖ్యఅతిథిగా రేణిగుంట శ్రీనివాసులు హాజరై ఈ సమావేశంను విజయవంతం చేయడమైనది. ఈ సమావేశం నందు 2026 సంవత్సరమునకు గాను నూతన గవర్నర్ గా అనుముల వేణుగోపాల్ చేత 2025 గవర్నర్ ముచ్చర్ల రాధాకృష్ణమూర్తి ప్రమాణం చేయించడం జరిగినది. తదుపరి కడప జిల్లా నూతన గవర్నర్ అనుమల వేణుగోపాల్ వారి క్యాబినెట్ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.




# మదనపల్లె జిల్లా కానుండడంతో పెరగనున్న హంగులు

### అద్దె ఇండ్లు, స్థలాలకు పెరగనున్న డిమాండ్... సంక్రాంత్రికి జిల్లాగా రూపుదిద్దుకోనున్న మదనపల్లె

**మదనపల్లె, డిసెంబర్ 7 ప్రభాతవార్త :**

దేశంలోనే అతిపెద్ద రెవెన్యూ డివిజన్‌గా ఉన్న మదనపల్లె ఎట్టకేలకు జిల్లాగా కానుండడంతో ఈ ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందనున్నది. ముఖ్యంగా పట్టణంలో ఉన్న ఖాళీస్థలాలు, అద్దె ఇండ్లకు డిమాండ్ పెరగనున్నది. 15రోజుల క్రితం మంత్రివర్గ ఉపసంఘం నివేదికల ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మదనపల్లెను జిల్లాగా ప్రకటించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందుకు గానూ ప్రభుత్వం జిల్లా అభ్యరంతరాల విషయంపై గెజిట్ కూడా విడుదలచేసింది. ఈనేపథ్యంలో రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి, రెవెన్యూ యంత్రాంగంతో కలసి పట్టణంలోని బిటి కళాశాలను, జిఆర్‌టిస్కూల్, రూరల్ ప్రాంతంలోని పాల్‌టెక్నికల్ కళాశాల భవనాలను పరిశీలించారు. బిటి కళాశాలను జిల్లాకలెక్టరేట్‌గా ఏర్పాటు చేసేందుకు రంగం సిద్దం చేసినట్లు తెలిపారు. ఆగమేఘాల మీద బిటి కళాశాల భవనాలను కూడా మర్మమ్మత్తులు చేపడుతున్నారు. ఈనెల 28కు గెజిట్ అభ్యరంతరాలు ముగియడంతో 30న ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా మదనపల్లెను జిల్లాగా అధికారికంగా ప్రకటించేందుకు ప్రభుత్వం రంగం సిద్దంచేస్తున్నట్లు తెలిసింది. అయితే సంక్రాంతి వరకు శూన్యమాసం ఉన్నందున మకర సంక్రాంతి తరువాత మదనపల్లెను జిల్లాగా అధికారికంగా ముఖ్యమంత్రి ప్రారంభించనున్నట్లు అధికార వర్గాలు తెలిపారు. ఏది ఏమైనా ఎట్టకేటలకు మదనపల్లె జిల్లా కావడం పట్ల కూటమి ప్రభుత్వానికి చెందిన టిడిపి, జనసేన, బిజెపి నాయకులు వారం రోజులుగా సంబరాలు జరుపుకొంటున్నారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్ని వర్గాల ప్రజాసంఘాలను, ప్రజలను కలుస్తూ మదనపల్లె జిల్లా కల నెరవేరిందంటూ సన్మాన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. మదనపల్లె జిల్లా కల ఎన్నో ఏళ్ళ కల నెరవేరిందని చెప్పుకోవడం జరుగుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌లు మదనపల్లెకు విచ్చేసి జిల్లా కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు రాజకీయ పార్టీ వర్గాలు తెలిపాయి. మదనపల్లె జిల్లా కానుండడంతో తెలుస్తుండడంతో ఇటు కర్నాటక, తమిళనాడు, తెలంగాణ ప్రాంతాలకు చెందిన వారు మదనపల్లె పరిసర ప్రాంతాల్లో భూములను కొనుగోలు చేసేందుకు పెద్దఎత్తున లావాదేవీలు జరుపుతున్నారు. అద్దె భవనాలకు కూడా డిమాండ్ ఏర్పడ నుండడంతో కొత్త భవనాలు నిర్మించేందు కూడా బిల్డర్లు ఆసక్తి చూపుతున్నారు. మదనపల్లె జిల్లా అయిన వెంటనే మదనపల్లె జనాభా అన్ని శాఖల ఉద్యోగులు, అధికారులతో కలసి పెద్దఎత్తున జనాబా పెరగనున్నది. ఇప్పటికే మదనపల్లె జనాభా రెండులక్షలకు పైగా ఉంది. మదనపల్లె జిల్లాలోకి తంబళ్ళపల్లె, పుంగనూరు, పీలేరు, మదనపల్లె నాలుగు నియోజకవర్గాల్లోని 19మండలాలను కలిపేందుకు అధికారులు మ్యాపింగ్ చేయడం జరిగింది. తొలుత 21మండలాలను జిల్లాలోకి చేర్చనున్నట్లు తెలియగా గెజిట్‌లో పులిచెర్ల, రొంపిచెర్ల మండలాలు వారు అభ్యంతరాలు తెలపడంతో మిగిలిన మండలాలను మదనపల్లె జిల్లాలోకి రానున్నాయి. ఇప్పటికే జిల్లా ఎస్‌పి, కలెక్టరేట్ కార్యాలయాలను సిద్దం చేసేందుకు అధికారులు ముమ్మరంగా పనులు చేపడుతున్నారు.



బిటి కళాశాలను పరిశీలిస్తున్న కలెక్టర్ (పాతచిత్రం)

## 12న మండల సమావేశం

**దువ్వూరు, డిసెంబర్ 07, ప్రభాతవార్త:**

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సభా భవన్ లో ఈనెల 12న శుక్రవారం 11 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. 12న జరిగే సమావేశానికి ఎంపీపీ కానాల జయచంద్రా రెడ్డి అధ్యక్షతన జరుగుతుందని, ఈ సమావేశానికి సంబంధిత ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు మండల స్థాయి అధికారులు హాజరు కావాలన్నారు. నీటి పారుదల, గృహ నిర్మాణం, రెవెన్యూ, వివిధ అభివృద్ధి కార్యక్రమాలు వంటి అంశాలపై చర్చ జరుగుతుందని సభ్యులందరూ హాజరుకావాలన్నారు.

# అనుమానస్పదతో వ్యక్తి మృతి

### క్లూస్ టీం విస్తృతంగా గాలింపులు

**సిద్ధవటం డిసెంబర్ 7 ప్రభాతవార్త**

కడప చెన్నై జాతీయ రహదారి సమీపన పొలంలో అనుమానాస్పదతో వ్యక్తి మృతి చెందడంతో పోలీసులు, క్లూస్ టీం, తనిఖీలు చేపట్టారు సిద్ధవటం మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపే సమీపాన లక్ష్మీదేవి పంట పొలంలో శనివారం రాత్రి పొలం కాపలాదారుడు నారాయణ (45) మృతి చెందాడు మృతుని భార్య రత్నమ్మ చెప్పిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి శనివారం రాత్రి నా భర్త నారాయణ అధికమద్యం సేవించి దుర్భాషలాడుతూ నా పైకి దాడికి యత్నం చేశాడని నేను భయభ్రాంతులకు గురై పరుగులు పెట్టి భాకరాపేట గ్రామానికి వెళ్లిపోయానని ఆదివారం ఉదయం తోటలోకి వచ్చి చూడగా నా భర్త మృతి చెందిన సమాచారాన్ని నా బంధువులకు తెలిపానని అన్నారు ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారాజు మాట్లాడుతూ రాబడిన సమాచారం మేరకు చర్చి పక్కన పొలంలో అనుమానస్పదలో వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం వచ్చిందని మృతి చెందిన నారాయణ నుదుటిపైన రక్తపు మరకలగాయం ఉందని కడప నుండి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది చేరుకొని తనిఖీలు చేపట్టారని జరిగిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై మహమ్మద్ రఫీ, క్లూస్ టీం ఇన్స్పెక్టర్, రుక్మిణి దేవిస్థానిక పోలీసులు పాల్గొన్నారు మృతి చెందిన వ్యక్తిని శవపరీక్ష నిమిత్తం కడప రిమ్స్ తరలించారు.



# ఆమె సేవలను 'బ్రిక్స్' మెచ్చింది !




వారిది విశాఖపట్నం నాన్న రెహమాన్ లారీ డ్రైవర్, అమ్మ మదీనాబీబీ చికెన్ దుకాణం నడుపుతారు. పేద కుటుంబం నిరక్ష్యరాస్యులు అయినా ఆ తల్లిదండ్రులు ఎక్కడా వెనకడుగు వేయలేదు. పిల్లలను బాగా చదువుకోవాలని ప్రోత్సహించారు.. వారి కృషి ఊరికే పోలేదు. కుమార్తెల్లో ఒకరైన ఆయేషా ఆ కుటుంబప్రతిష్ఠను మరో స్థాయికి తీసుకెళ్లారు. బ్రిక్స్ దేశాల యూత్ సమ్మిట్లో పాల్గొని అందరి ప్రశంసలందుకున్నారు. తన ప్రస్థానం గురించి అడిగితే ఆమె ఇలా చెబుతారు..

మేం ముగ్గురమ్మాయిలం. అమ్మ నాన్న చదువుకోలేదు. మాకు సొంతిల్లు కూడా లేదు. కానీ నాన్న మమ్మల్ని చదువుకోవాలని నిరంతరం ప్రోత్సహించేవారు. ప్రభుత్వ స్కూళ్లలోనేచదివినా మాకు ఎలాంటిలోటూ రానిచేనచవారు కాదు. పెద్దక బిటెక్, రెండో అక్క ఎంబిఎ చదివారు. నేను విసయనగరం కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయంలో పిజి చదివా. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆర్గానిక్ కెమిస్ట్రీలో పిహెచ్‌డి సీటు సాధించా. అంత పెద్ద చదువులు చదివించలేని అమ్మానాన్నలను కష్టపెట్టలేక ఫెలోసిప్‌తో సర్దుకుంటానని వారికి చెప్పి వచ్చా. అన్నట్లుగానే ఇప్పటికీ ఇంటి నుంచి డబ్బులు తీసుకోలేదు. నా ఫెలోసిప్ డబ్బులనే సరిపెట్టుకున్నా.

పిహెచ్‌డి చేస్తున్నప్పుడే విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించాను దానికో నేపథ్యం ఉంది. డిగ్రీ చదువుతున్న సమయంలో ఫీజు రీలయంబర్స్‌మెంట్ నిలిచిపోతే ఎబివిపి కార్యకర్తలు మా తరఫున పోరాడారు. నాకూ అలా అందరి తరఫున నిలబడాలని, నాయకురాలిగా ఎదగాలని అనిపించేది. సెంట్రల్ యూనివర్సిటీకి వచ్చాక దానికో రూపం వచ్చింది. ఎబివిపి సభ్యత్వం తీసుకుని సంస్థాగత కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనేదాన్ని. హెచ్‌సియూలో ఎబివిపిలో చేరిన ఏకైక ముస్లిం అమ్మాయిని నేనే. చదువుకుంటూనే యూనివర్సిటీ తరఫున పలు సామాజిక సేవా కార్యకలాపాల్లో పాల్గొన్నాను. మానవ హక్కులు, రుతుక్రమం సమయంలో పాటించాల్సిన శుభ్రత గురించి మురికివాడల్లో ప్రచారం చేశాను. మహిళా సాధికారత కోసం మిషన్ సహాస్రి కింద పలు కార్యక్రమాల్లో పాల్గొన్నాను. అటు చదువునూ ఎక్కడా నిర్లక్ష్యం చేయలేదు. ఇటీవల రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి నేను మాత్రమే ఎంపికయ్యాను. యూత్ కమ్యూనిటీ సర్వీసెస్, వాలంటరీ వర్క్‌లపై నన్ను బ్రిక్స్ సదస్సు అభినదించింది. వివిధ విషయాలపై నా ప్రతిపాదనలను కేంద్ర మంత్రి రక్షా ఖాడ్సే కూడా ప్రశంసించారు. ఇంట్లో ముగ్గురూ ఆడపిల్లలే.. ఒక్క కొడుకు లేడని తలోకరకంగా మాట్లాడేవారు వాటిని పట్టించుకోకుండా నాన్న ప్రోత్సహించేవారు. సొంతంగా ఎన్జీవో ఏర్పాటుచేయాలని పిహెచ్‌డిలో చేరినప్పుడే నిశ్చయించుకున్నా. □

# ఓటమి ఎరుగని నేత హసీనా..

**షేక్ హసీనా.. ప్రస్తుతం ప్రపంచమంతా వినిపిస్తోన్న పేరు. బంగ్లా జాతిపిత కూతురుగా ప్రపంచంలోనే అత్యధిక కాలం ఏలిన మహిళా దేశానేతగా. బంగ్లాదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించిన ఐరన్ లేడీగా.. ఎన్నో కీర్తికిరీటాల్ని సొంతం చేసుకున్న నాయకురాలు. నాన్న నమ్మిన్న సిద్ధాంతాలకు కట్టుబడి.. స్వదేశం కోసం ఆమె అలుపెరుగని పోరాటమే చేశారు!**



అది ఆగస్టు 15, 1975 ఢాకా నగరం అప్పుడే నిద్రలేస్తోంది. ఆకస్మాత్తుగా బుల్లెట్ల శబ్దం. అదెక్కడో కాదు, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్ వ్యక్తిగత నివాసంలోనే. ఆర్మీ ఇంటిని చుట్టుముట్టిందని ఆ కుటుంబానికి అర్థమైంది. అంతా ఒక గదిలో దాక్కున్నారు. కాల్పులు నిలిచిపోయాయనుకుని ఆయన బయటకు వచ్చారు. వెంటనే ఆర్మీ అధికారులు ఆయన్ని చుట్టుముట్టి, బుల్లెట్ల వర్షం కురింపిచారు. 18 తూటాలు శరీరాన్ని ఛిద్రం చేశాయి. ముజిబుర్ రక్తపు మడుగులో పడిపోయారు. కుటుంబంలో అందరూ చనిపోయారు. కానీ, ఈ మారణకాండ నుంచి ఆయన ఇద్దరు కూతుళ్లూ తప్పించుకున్నారు. ఎందుకంటే వాళ్లిద్దరూ అప్పుడు జర్మనీలో ఉన్నారు. వారిలో ఒకరే బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా. బంగ్లాదేశ్ రాయబారి, తన కుటుంబ మరణవార్త వినిపించిన వెంటనే ఆమె దిగ్భ్రాంతికి గురయ్యారు. అప్పటి నుంచీ హసీనా జీవితం మారిపోయింది. అలాంటి పరిస్థితుల నుంచి బంగ్లా ప్రధాని అయ్యేవరకూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు హసీనా. ఐదుగురు పిల్లల్లో పెద్దవారు హసీనా. 1947లో తూర్పు పాకిస్థాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్)లో జన్మించారు. తండ్రి అప్పటికే రాజకీయనాయకుడు. బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో చురుగ్గా ఉండేవారు. దీంతో పాకిస్థాన్ ప్రభుత్వం అనేకసార్లు ఆయన్ని అరెస్టు చేసింది. అందుకే హసీనా, ఆమె తోబుట్టువులకు అందరి పిల్లల్లా నాన్నతో కూర్చొని సరదాగా కబుర్లు చెప్పే అనుభూతులే లేవు. తండ్రి ముజిబుర్, పాకిస్థానీ డిక్టేటర్ల గురించి చెప్పిన విషయాలూ, ఆయన్ను జైలుపాలు చేయడం..లాంటి పరిస్థితులు చిన్నారి హసీనాను ఆలోచింపజేసేవి. పాకిస్థాన్ మీద వ్యతిరేకతను పెంచాయి. ఢాకా యూనివ్సటీలో చదువుకునే రోజుల్లోనే రాజకీయాల్లో చురుగ్గా ఉండేవారు హసీనా. 1967లో న్యూక్లియర్ సైంటిస్ట్ వాజీద్ మియాను పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. అప్పటికి బంగ్లాదేశ్ ఉద్యమం మరింత బలం పుంజుకుని 1971లో భారత్ సాయంతో బంగ్లా స్వతంత్ర దేశంగా ఏర్పడింది.

.. ద్వేషం పెంచుకోలేదు!.. నాన్న బంగ్లా అధ్యక్షుడు అయ్యారు. అంతా బావుంది కదా అనుకుని జర్మనీలో ఉనన భర్త దగ్గరకు వెళ్లిపోయారు హసీనా. 1975 జులైలో కుటుంబమంతా తనను చూడ్డానికీ వచ్చారు. అయితే, అదే వాళ్ల చివరి చూపని అనుకోలేదామె. తరవాత నెలరోజులకే కుటుంబమంతా చనిపోయారన్న వార్త విన్నారు. తండ్రి మృత్యుబడిలోకి జరిగిపోయిన ఆ రాత్రి ఆమెకు ఎప్పటికీ పీడకలే. కానీ ఆమె దాన్నే తలచుకుంటూ కుమిలిపోలేదు. అది జరిగిన కొద్ది రోజులకే హసీనా ఢిల్లీ వచ్చి ప్రధాని ఇందిరాగాంధీని కలిశారు. భారత్‌లో ఆరేళ్లు నివసించారు. ఢాకాలో సైన్యం దేశాన్ని చేతుల్లోకి తీసుకుంది. దాంతో ఆమెకు ఇంటికి వెళ్లడమూ కష్టమైంది. కానీ ఎన్నో సంప్రదింపులతో ప్రపంచ దేశాల మద్దతు కూడగట్టగలిగారు హసీనా. కుటుంబన్ని పొట్టనబెట్టుకున్న సమాజాన్ని ద్వేషించకుండా.. ఆ దేశానికే సేవ చేసేందుకు.. 1981లో నాన్న స్థాపించిన పార్టీ అవామీ లీగ్‌కు అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. వేలమంది ప్రజలు ఎయిర్‌పోర్టు నుంచి ఇంటి వరకూ ఆమెకు స్వాగతం పలికారు. 15 పార్టీలను కూడగట్టి మిలిటరీ రెజీమ్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేశారు. 1983లో ఆర్మీ ఢాకా యూనివర్సిటీలోకి ప్రవేశించి విద్యార్థుల మీద కాల్పులు జరిపింది. దానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తోన్న హసీనాను ఆర్మీ కళ్లకు గంతలు కట్టి మరీ కస్టడీలోకి తీసుకుంది. ఇలాంటి పరిస్థితులు నిత్యం జరిగేవి. ఇలా ఎన్నో నిర్బంధనలు.. 19 సార్లు హత్యాయత్నాలూ.. హసీనాను ఏమీ చేయలేకపోయాయి. 1996లో మొదటిసారి ప్రధాని అయ్యారామె ఆ తరవాత కథ మారింది. 2008 2014,2019, 2024 ఎన్నికల్లో వరుసగా నాలుగుసార్లు మొత్తం ఐదు పర్యాయాలు ప్రధానిగా వ్యవహరించి ప్రపంచంలోనే ఎక్కువకాలం పాలించిన మహిళగానూ చరిత్ర సృష్టించారు. అనేక సంస్కరణలలతో దేశ ఆర్థిక రంగాన్ని కొత్త పుంతలు తొక్కించారు. ప్రభుత్వ సృష్టించారు. అనేక సంస్కరణలతో దేశ ఆర్థిక రంగాన్ని కొత్త పుంతలు తొక్కించారు. ప్రభుత్వ విధానల్లో మిలిటరీ జోక్యం కల్పించుకోకుండా చేశారు. తండ్రి నుంచి నేర్చుకున్న లౌకికవాదాన్ని ప్రోత్సహిస్తూ మైనారిటీల మద్దతునీ దక్కించుకున్నారు. కానీ అప్పట్లో తండ్రి తెచ్చిన రిజర్వేషన్లే.. నేడు ఆమెను గద్దె దిగేలా.. చివరికి దేశాన్నీ వీడేలా చేయడం బాధాకరం. □

# ఆకట్టుకునే ముత్యాల చోకర్







శ్రావణంలో పూజలు, పెళ్లిళ్లు, వ్రతాలు..చాలానే ఉంటాయి. ఈ సందర్భాల్లో పట్టు చీరలు కట్టి నిండుగ అనిపించాలని ఎవరు కోరుకోరు చెప్పండి. ఇలాంటప్పుడు మెడలో చోకర్ పెడితే ఆ కళే వేరు. అయితే నిన్న మొన్నటిలా బంగారంతో చేసినవీ, ఆడంబరంగా కనిపించేవి కోరుకోవడం లేదు ఈ తరం అమ్మాయిలు. సింపుల్‌గా ఉండాలి. స్టైలిష్‌గా కనిపించాలి అంటున్నారు. కాలాన్ని బట్టి దుస్తులు, చాక్సెసరీల్లోనే.. నగల్లోనూ ఫ్యాషన్లు ఎప్పటికప్పుడు మారిపోతూ ఉంటాయి. అలాంటి అందం తెచ్చే వాటిల్లో ముత్యాలది ప్రత్యేపాత్ర. అందుకే వీటితో చేసిన బోకర్లు ఇప్పుడు ట్రెండింగ్‌లోకి వచ్చాయి. పండగ అయినా వేడుక అయినా.. ఇదొక్కటి మెడలో పెట్టుకుంటే చాలు.. మెరిసిపోవచ్చు. మధ్యలో చిన్న పెండెంట్.. చుట్టూ ముత్యాలు ముఖాన్ని చంద్రబింబంలా మెరిపిస్తాయి. వాటిని ఓ సారి మీరు








# జలుబుకు శొంఠి మంచి మందు



వర్షాలు పడుతున్నాయి. ఈ ముసురుకి జలుబు, దగ్గు, జ్వరం.. ఇట్టే వచ్చేస్తుంటాయి. వీటితో పాటు అజీర్తి, వికారం వంటి వాటిని త్వరగా తగ్గించడానికి శొంఠి చక్కటి పరిష్కారం. ఇది మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుంది. అవేంటో? ఇంతకీ దీన్ని ఎలా వాడాలో చూద్దామా.. ఆగని తుమ్ములు, జ్వరం వచ్చిన భావన.. ఏపనీ చేయనివ్వవు. ఇలాంటప్పుడు శొంఠిపొడికి చిటికెడు బెల్లం ముక్క కలిపి రోజూ తిని చూడండి. జలుబు పరారవుతుంది. లేదంటే చిన్న శొంఠి ముక్క, రెడు లవగంగాలు, కాస్త పసుపు, ఉప్పు నీళ్లల్లో వేసి మురిగించి, గోరువెచ్చగా ఉన్నప్పుడు తాగితే సరి. గొంతు గరగర తగ్గుతుంది.

- ఈ కాలంలో అన్నం తినేటప్పుడు మొదటి ముద్దలో కాస్త శొంఠి పొడి, ఆవునెయ్యి కలిపి తినండి ఇది జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. అజీర్తిని పోగొట్టి, ఆకలిని పుట్టిస్తుంది.
- వేడి నీళ్లల్లో శొంఠి పొడిని కలిపి మరగించి, అరచెంచా తేనె కలిపి తాగితే, ఇది శరీరంలోని కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది.
- రోజు రాత్రిపూట వేడి పాలల్లో కాస్త శొంఠి పొడి పావు చెంచా చక్కెర కలిపి తాగండి మూత్రాశయ ఇబ్బందులు తగ్గుముఖం పడతాయి. □

గుండె నొప్పి వున్నచోట 200 గ్రాములు దురదగుండాకు ముద్దవేసి నొప్పి వున్నచోట పెట్టే ఇత్తడి చెంబులో వేడిబొగ్గులు వేసి కాపడం పెడితే గుండెనొప్పి కొన్ని సం॥ల వరకు అగుపడదు. మోకాలు నొప్పులకు కూడా ఈ వైద్యం పనిచేయును. □

చెలి చిట్కా

# పరిమళంతో జ్ఞాపకశక్తి మెరుగు..

అమ్మకిస్తే జాగ్రత్తగా దాస్తుందని, పిల్లలు వస్తువులను మనకిస్తారు. తీరా తిరిగి వాళ్లడినప్పుడే చిక్కంతా. జాగ్రత్తగా దాచిపెట్టామని మాత్రమే గుర్తుంటుంది. అయితే.. ఎంతకూ జ్ఞాపకం రాదు. పని ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు వంటివి ఎదురైనప్పు జ్ఞాపకశక్తి దూరమవుతుంది. అలాగే మెనోపాజ్ సమయంలోనూ ఇది తగ్గుతుంటుంది. దీన్ని తిరిగి తీసుకురావడంలో పరిమళద్రవ్యాలు సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. మెదడులో మరుగున పడే జ్ఞాపకాలను తిరిగి పరిమళద్రవ్యాల వాసనలతో బయటకి తేవొచ్చని పిట్స్ బర్గ్‌స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధన బృందం తాజాగా ఓ అధ్యయనంలో తేల్చింది. జ్ఞాపకం తెచ్చుకోవడం కోసం తీవ్రంగా ఆలోచించేటప్పుడు మెదడు వెంటనే స్పందించాల్సి ఉంటుంది. అయితే తీవ్ర ఒత్తిడివల్ల మెదడులోని అక్కడి భాగం నియంత్రణకు గురవుతుంది. ఈ సమస్య ఉన్న కొందరికి కాఫీ గింజలు, లవంగ మొగ్గలు, నారింజ ఎసెన్షియల్ ఆయిల్ వంటివాటితో చేసిన కొన్నిరకాల పరిమళనద్రవ్యాల వాసనలను చూపించారు. దాంతో దూరమైన వారి జ్ఞాపకాలు క్రమేపీ తిరిగి రావడం మొదలయ్యాయి. చిన్న చిన్న విషయాలను కూడా ఒత్తిడి మర్చిపోయేలా చేస్తోంది. అందుకే ఉదయం ఇంటిపని మొదలుపెట్టేటప్పుడు లేదా రాత్రి నిద్రపోయే ముందు గదిని సహజసిద్ధమైన పరిమళాలతో నింపితే చాలు. జ్ఞాపకశక్తిని కాపాడుకోవచ్చు. మరిగించిన ముప్పావుకప్పు నీటిలో నాలుగు టేబుల్‌స్పూన్ల తులసి ఆకులు వేసి రెండు నిమిషాలు మరగనిచ్చి చల్లార్చాలి. దీన్ని వడకట్టి స్ప్రే సీసాలో నింపాలి. ఇందులో ముప్పావు కప్పు డిస్టిల్డ్ వాటర్, అయిదు చుక్కల నిమ్మ ఎసెన్షియల్ ఆయిల్ వేసిబాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ఇల్లంతా స్ప్రే చేస్తే చాలు. అలాగే చిన్న గిన్నె లేదా మట్టికుండలో గుప్పెడు నారింజపండు ముక్కలు ఏడెనిమిది లవంగాలు, చిన్నచిన్నగా కట్ చేసిన అయిదారు దాల్చినచెక్క ముక్కలను వేయాలి. ఇవి మునిగేలా నీటిని పోసి బాగామరిగిస్తే చాలు. ఇల్లంతా సువాసనతో నిండుతుంది. కుండీలో విరిసిన గులాబీలు నాలుగింటిని వాజ్‌లో ఉంచి భోజనబల్ల లేదా టీపాయిపై సర్దాలి. గులాబీల పరిమళం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తూనే ఉల్లాసంగానూ ఉంచుతుంది. □



# అతినిద్ర ఆరోగ్యానికి హాని



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న : మా అమ్మాయి ఎప్పుడు పడితే అప్పుడు నిద్ర పోతోంది. నిద్ర చోటెరగదు అన్నట్టు ఎక్కడ పడితే అక్కడ నిద్రపోతోంది. ఏడాది క్రితం బిటెక్ పూర్తి చేసింది. ఉద్యోగ ప్రయత్నాలు చేస్తోంది. మంచి సంబంధం చూసి పెళ్లి చేద్దామనుకుంటున్నాము. అయితే ఆమె నిద్రతీరు చూసి భయం వేస్తుంది పెళ్లయిన తరువాత కూడ ఇలా నిద్రపోతే అత్తమామలు, భర్తతో గొడవ తప్పదన్న ఆందోళన కలుగుతోంది. రాత్రి పది పదకొండు గంటలకు పడుకుని ఉదయం పది తరువాత లేస్తుంది. నిక్కి నీలిగి గంట తరువాత స్నానం చేస్తుంది. టిఫిన్ తిన్న తరువాత మళ్లీ గదిలోకి వెళ్లి పడుకుంటుంది. రెండుకో, మూడుకో లేచి భోజనం చేస్తుంది. అలాగే ప్రయాణ సమయంలో బస్సు కారు, రైలు ఏది ఎక్కినా ఎక్కువ సమయం నిద్రపోతుంది. ఈ మధ్య కాలంలో బరువు బాగా పెరిగింది. అప్పుడప్పుడు వెన్నునొప్పి, మెడనొప్పి అంటూ అమ్మమ్మ వద్ద మసాజ్ చేయించుకుంటుంది. నీరసం, అలసటకు గురవుతున్నది. ఒక్కోసారి తలనొప్పితో బాధపడుతోంది. పని పాటా లేకుండా తిని నిద్రపోవడం మంచిది కాదంటే వినడం లేదు. అతి నిద్రాలోలురు తెలివిలేని మూర్ఖులు అన్నట్టు ఆమె తెలివి తక్కువగా వ్యవహరిస్తోంది. రోజు ఉదయమే లేచి ఇంటి పనులు నేర్చుకోమంటే ససేమిరా అంటోంది. పరుగులు తీయవలసిన 22 ఏళ్ళ వయస్సులో ఆమె ఇలా వ్యవహ రించడం ఏమిటో అర్థం కాలేదు. ఇది కూడ ఏదైనా రుగ్మతా? దీని నుంచి బయట పడే మార్గం ఉందా తెలపగలరు.**

**- ఒక సోదరి, శ్రీకాళహస్తి**

**జవాబు:** కొందరు అనారోగ్య సమస్యల వల్ల అతిగా నిద్ర పోతుంటారు. కళ్ళు తిరగడం, చెవిలో హోరు ఉన్న కొందరు ఎక్కువగా పడుకోవడం జరుగుతుంది. కొంతమందిలో మానసిక ఒత్తిడి, డిప్రెషన్ అతి నిద్రకు దారి తీస్తుంది. నిరాశ, నిస్పృహ, సోమరితనం, బద్ధకం, అధిక బరువు ఉన్నవారిలో కొందరు ఎక్కువగా నిద్ర పోతుంటారు. అలా కాకుండా పని పాటా లేకుండా నిద్ర అలవాటు చేసుకున్న వారిలో శారీరక,మానసిక రుగ్మతలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. శరీరానికి ఆహారంతో పాటు నిద్ర విశ్రాంతి అవసరం. నిద్ర మన ఆరోగ్యాన్ని ఎన్నో రకాలుగా కాపాడుతుంది. ఇప్పటి ఉరుకులు, పరుగుల జీవితంలో చాలమంది తగినంత నిద్రలేక రుగ్మతల బారిన పడుతు న్నారు. అయితే అతిగా నిద్ర నిద్రించడం కూడా ఆరోగ్యానికి హానికరంగా పరిణమిస్తుంది. రోజుకు ఏడు నుంచి తొమ్మిది గంటల నిద్ర అవసరం. ఆరు గంటలకంటే తక్కువ నిద్రపోతే సమస్యలు తప్పవు. అలాగే రోజుకు 10 గంటల కన్నా అధికంగా నిద్ర పోయినా ముప్పే అంటున్నారు నిపుణులు. అతి నిద్రవల్ల శరీరం చైతన్యం కోల్పోతుంది. చురుకుదనం తగ్గిపోతుంది. వెన్నునొప్పి, తలనొప్పి కండరాల నొప్పి వస్తుంది అతినిద్రవల్ల 15 శాతం మందిలో డిప్రెషన్ ఉన్నట్టు సర్వేలలో తేలింది. దీనివల్ల నాడీ వ్యవస్థ మెదడు సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి ఒక సారి డాక్టరు ద్వారా శారీరక, మానసిక పరీక్షలు చేసి లోపాలు ఉంటే చికిత్స చేయించండి. సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించడం కూడ మంచిది. ఆమె జీవన శైలిలో మార్పులు తీసుకుని వస్తే అతి నిద్ర సమస్య తొలగిపోతుంది. □



వ్యథ

# వెలిగించిన దీపం

ఆధ్యాత్మికం



ఇచ్చా

**మరణం అనేది సాయివంటి మహనీయులు సొత్తు.** వారికి ఇష్టమైతే వెల్లడి చేస్తారు. లేకుంటే లేదు. సాయింటి సత్పురుషులు సూచనలు కూడా అప్పుడప్పుడు ఇచ్చేవారు వారి మరణం గురించి, నాలుగు నెలల తరువాత సమాధి చెందుతాపననగా సాయిబాబా , కాశీం అనే వ్యక్తితో ఔరంగాబాదు వెళ్లి అక్కడ ఉండే షంషుద్దీన్ మియాను రద్పించు అతనికి ఈ రెండు వందల రూపాయలివ్వు అక్కడ మౌలు, కవ్వాలి, న్యాస్ జరిపించు ఇంకా బన్నే మియా దగ్గరకు వెళ్లి వారి మెడలో ఈ పూల మాల వేసి 'నన్ దిన్, నవ్ తారీక్ అల్లా మియానే అప్నాదేనియా లేగయా, మర్జీ అల్లాకి అని చెప్పు' ఈ సంఘటన జూన్ మాసంలో జరిగి ఉంటుంది. కాశీం, ఇమాంభాయ్, భోటేఖాన్, అమీర్‌లు ఔరంగాబాదు చేరారు. షంషుదీనదన్‌ను కలిసి వచ్చిన పని చెప్పారు. షంషుద్దీన్ ఎంతో మందిని ఆహ్వానించి ఘనంగా సంతర్పణ (న్యాస్) చేశాడు. తరవాత సాధువులను గురించి కవ్వాలీ జరిపించాడు. మౌలు కూడా (దేవుని స్తుతిస్తూ పాడే పాటలు) చేయించాడు ఇక బన్నేమియా దగ్గరకు పోయారు వారు అప్పటికి బన్నేమియాకు 102 ఏండ్లు. సాయిబాబా సమకాలికులలో పేరు ప్రఖ్యాతులున్న సూఫీ యోగు ముగ్గురు। బన్నేమియా, బన్నేమియా అసలు పేరు హజ్రత్ ఆడంషా బియాబాని రిఫాయత్ చిస్తీ. ఆయన చిస్తీ సాంప్రదాయకుడని అంటారు. సాయిబాబాయే ఈయనకు దివ్య దర్శనమును ఇప్పించి, ఔరంగాబాదుకు పంపారని మెహర్ బాబా అంటారు. ఏది ఏమైనా బన్నేమియా వద్దకు కాశీం మొదలైన వారు పోగా, ఆయన తన్మయత్వంతో ఒక చేయి పైకెత్తి, వేరొక చేయి క్రిందకు పెట్టి నిలబడి ఉన్నారు. బన్నేమియా నిజ స్థితికి వస్తారమోనని గుంటవరకు వేచి ఉన్నారు వారు, నిజస్థితికి రాకుంటే సాయిబాబా ఇచ్చిన పూలమాలను ఆయన మెడలో వేశాడు ఇమాంఖాన్. బన్నేమియా మామూలు స్థితికి రాగానే సాయిబాబా చెప్పిన మాటలను చెప్పారు. అప్పుడు బన్నేమియా తదేకంగా కాశం వైపు చూస్తూ ఉండిపోయారు. కన్నుల నుండి నీరు కారసాగింది. ఇక వారు బనేనమియా దగ్గర సెలవు తీసుకుని షిరిడీ చేరారు. బన్నేమియా సాయి బాబాసమాధి చెందిన 3 సంవత్సరములకు సామాధి చెందారు. సాయి ముందస్తు సూచనను కొందరు మాత్రమేచెందారు. సాయి ముందస్తు సూచనను కొందరు మాత్రమే గ్రహించగలిగారు.

## మండల అభివృద్దే లక్ష్యం

సుండుపల్లె, డిసెంబర్ 07,ప్రభాతవార్త :



సుండుపల్లె టౌన్ పరిధిలో అన్నికుటుంబాలకు తాగునీటిని అందిస్తున్న బహుదాన నదినుండి పైపులైన్ సంవత్సరాల తరబడి ఇటు నాయకులు అటు పంచాయతీ అధికారులు పట్టించు కొక పైపులు తృప్పుపట్టి నీళ్ల ట్యాంకు పాచి పట్టి ఉండగా విషయాన్నీ టిడిపి రాష్ట్ర అధికారి ప్రతినిధి చప్పిడి. మహేష్ నాయుడు మండల అధ్యక్షుడు చప్పిడి. రమేష్ నాయుడు దృష్టికి తీసుకుపోగా స్పందించిన అగ్రహారం దగ్గర ఉన్న నీళ్ల ట్యాంకు శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంక్షేమమే కార్పొరేషన్ లక్ష్యం కావాలి

వేంపల్లి:డిసెంబర్ 07(ప్రభాత వార్త)



రాష్ట్రములో బ్రాహ్మణుల సంక్షేమ మే లక్ష్యం గా కార్పొరేషన్ పని తీరు ఉండాలని బ్రాహ్మణుల ను ఆర్థికంగా ముందుకు తీసుకుపోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసారని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు పీవీయెస్ వి ప్రసాదరావు సూగురు రఘునాథరావు లు ఒక ప్రకటన లో తెలిపారు. బ్రాహ్మణ కార్పొరేషన్ 10వ వార్షికోత్సవ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014వరకు బ్రాహ్మణులును ఆర్థికంగా ముందుకు తీసుకుపోవడానికి ఏ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని 2014ఎన్నికలు సందర్భంగా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం 2014డిసెంబర్ 5న25కోట్ల తో కార్పొరేషన్ ఏర్పాటు చేసారని వార్షికోత్సవ సందర్భంగా చంద్రబాబు కు కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు పేర్కొన్నారు. 2014నుండీ 2019 మార్చి వరకు 165000కుటుంబాలు 265 కోట్ల రూపాయలు కార్పొరేషన్ ద్వారా లబ్ది పొందారని 2019 నుండీ నేటివరకు కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణులకు లబ్ది జరగ లేదని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరిగి కార్పొరేషన్ పై ఆశలు ఏర్పడ్డాయని నేటికీ పాలక మండలి పూర్తిగా వచ్చిందని ఇక బ్రాహ్మణ సంక్షేమ మే లక్ష్యం గా పనిచేసి బ్రాహ్మణులు కు మేలు జరిగేలా చూడాలని కోరారు. చైర్మన్ బాధ్యతలు చేపట్టి 70రోజులు అయ్యిందని కనీసం వార్షికోత్సవ సందర్భంగా గరుడ పథకం ప్రారంభించేచే బాగుండేదని దరఖాస్తు చేసుకొనే ఆప్షన్ ఇవ్వాలని చైర్మన్ ను కోరుతున్నట్లు వారు తెలిపారు. బ్రాహ్మణుల కోసం చైతన్య వేదిక నిర్వీరామంగా కృషి చేస్తుందని బ్రాహ్మణ లకు మేలు జరగడానికి క్రెడిట్ సొసైటీ మరింత పారదర్శకంగా పనిచేయాలని సభ్యుల సంఖ్య పెరిగేలా పాలక మండలి బ్రాహ్మణ సంఘాలు కృషి చేయాలనీ కోరారు. క్రెడిట్ సొసైటీ సభ్యులు కు ఋణాలు మంజూరు సరళతరం చేయాలనీ ప్రభుత్వఉద్యోగి లేదాఇన్కమటాక్స్ హోల్డర్ సంతకాల కండిషన్ తొలగించాలని వారు కోరారు. ఏమైనా బ్రాహ్మణ సంక్షే మం కోసం కృషి చేస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు వారు పేర్కొన్నారు.

## స్టేట్ సోషియల్ జాయింట్ సెక్రటరీగా విజయకుమార్

పులివెందుల,డిసెంబర్ 7, ప్రభాతవార్త :



వైకాపా అధినేత మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో స్టేట్ వైస్సార్సీపీ సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీగా పులివెందులకు చెందిన కొంగనపల్లి విజయ్ కుమార్‌ను నియమించినట్టు పార్టీ అధిష్టానం నియామక పత్రం విడుదల చేశారు. పులివెందులలో వైకాపా కార్యక్రమాలలో విజయ కుమార్ గత కొన్ని సంవత్సరాలుగా చురుగ్గా పాల్గొంటున్నాడు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతు తనపై నమ్మకం ఉంచి నన్ను స్టేట్ వైస్సార్సీపీ సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీగా నియమించిన మాజీ సీఎం జగన్‌కి, ఎంపీ అవినాష్‌కి వైఎస్ మనోహర్‌రెడ్డికి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, చవ్వా దుష్యంత్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గాలివీడు, డిసెంబర్ 7(ప్రభాతవార్త):

మండల కేం ద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో 1982-83 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. స్థానిక ఎస్‌కే ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో మిత్రులందరూ గత స్మృతులను నెమరువేసుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చాలా కాలం తర్వాత వారు కలుసుకోవడంతో పరస్పరం బాగోగులు అడిగి తెలుసుకుంటూ భావోద్వేగతంతో సంభాషణలు సాగాయి. సుదూర ప్రాంతాల్లో స్థిరపడి ఉన్న కొంత మంది పూర్వ విదా ్యర్థులు కూడా ప్రత్యేకంగా హాజరై తమ అనుభవాలను పంచుకోవడంతో కార్యక్రమం మరింత గుర్తు చేసుకుంటూ ఆత్మీయ వాతావరణంలో ఏర్పాటు చేసిన విందు భోజనంతో కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ముగిసింది.

## కార్యాచరణ రూపొందించిన సిద్దవటం జేపీసీ

సిద్ధవటం డిసెంబర్ 7 ప్రభాతవార్త



మండలాన్ని రాయచోటిలో కలుపుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్స్ పైన సిద్దవటం జేపీసీ సభ్యులు మండిపడ్డారు. ఆదివారం మండల కేంద్రమైన సిద్దవటంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశమై కార్యాచరణ రూపొందించారు. సోమవారం మండలంలోని ప్రజలు స్వచ్ఛందంగా కడప జిల్లా కలెక్టరు ఎవరి అభిప్రాయాలు వారు అర్జీ రూపంలో రాసి కలెక్టరు అందచేయాలని పిలుపునిచ్చారు. మండలాన్ని రాయచోటిలో కలిపితే ప్రజలకు జరిగే నష్టాన్ని వివరిస్తూ సోమమారం కలెక్టరు కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్‌లో అర్జీలు ఇవ్వాలన్నారు. గ్రామాలలో వున్న ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి కొవ్వొత్తులను, దీపాలను వెలిగించి శాంతియుత నిరసన ప్రదర్శనలు చేయాలని కోరారు. త్వరలో భారీ ర్యాలీ మానవహారం, రిలే నిరాహారదీక్షలు వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జెపిసి నాయకులు స్దానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య జనసేన నాయకులు డాక్టర్ భవనాసి నారాయణ పసుపులేటి కళ్యాణ్ రాజేష్ అవ్వారు రవి దేరంగుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సర్వీస్ అదనపులోడు క్రమబద్ధీకరణ

మైదుకూరు, డిసెంబర్ 07, ప్రభాతవార్త:

ఇంటి అవసరాల నిమిత్తం తీసుకున్న విద్యుత్ సర్వీసు మీద అదనపు లోడు క్రమబద్ధీకరణకు 30వ తేదీ వరకు ఉన్న 50 శాతం రాయితీ ప్రజలు ఉపయోగించుకోవాలని సబ్ డివిజన్ అధికారి శ్రీకాంత్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశముల ప్రకారం రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి మరియు దక్షిణ ప్రాంత విద్యుత్ సంస్థ వినియోగదారుల సౌకర్యార్థం అదనపు లోడు క్రమబద్ధీకరణకు 30వ తేదీ వరకు కల్పించిన 50 శాతం రాయితీ సౌకర్యం వినియోగించుకుని మీ ఇంటి అవసరాల నిమిత్తం తీసుకున్న విద్యుత్ సర్వీసు మీద అదనపు లోడు మీ అవసరం మేరకు పెంచుకోవటానికి వినియోగదారులు ముందుకు రావాలన్నారు. ఈ అవకాశం పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందరికీ ఉన్నది, ఈ 50 శాతం రాయితీ అనేది కేవలం ఇంటికి సంబంధించిన సర్వీసుకు మాత్రమే.ఈ స్కీమ్ ద్వారా చెల్లింపుకు మీకు దగ్గరలో ఉన్న మీసేవ (లేదా) మీ మండల విద్యుత్ అధికారిని, ఇంకా ఏవైనా అనుమానాలు ఉంటే 9440811948 నంబరుకు సంప్రదించి వివరాలు తెలుసుకోగలరు.

## ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

కెవిపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త;



వైద్య శిబిరానికి విశేష స్పందన

నియోజకవర్గంలోని వాల్మీకిపురంలో సహారా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రామస్వామి హృదయాలయ హాస్పిటల్ చంద్రశేఖర్, హేమప్రియ, డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి వైద్యులు వంశీధర్ రెడ్డి, దంత వైద్య నిపుణులు హరి జయకృష్ణ, ఆర్థోపెడిక్ వైద్యులు అనిల్ కుమార్, అక్లిన్ పాత్ ల్యాబ్స్ ప్రదీప్ కుమార్ వైద్య బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 300కి వైద్య చికిత్స నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాదిక్, జమీల్, ఖలందర్, ఆషర్, ఇర్ఫాన్, అయ్యప్ప, జావీద్, మన్నా, ఇమ్రాన్, సయ్యద్ భాషా పాల్గొన్నారు.

## వైభవంగా తెప్పదేవర

తంబళ్లపల్లె డిసెంబర్ 7 ప్రభాతవార్త ః



కనుమరుగవుతున్న పురాతన సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ తంబళ్లపల్లె మండలం ముద్దలదొడ్డి పంచాయతీలో పూర్వికులు నిర్వహించే తెప్పదేవర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు అప్పిరెడ్డి చెరువు కట్టమీద గంగమ్మకు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి తెప్పలో గంగమ్మ తల్లిని చెరువు నీటిలో ఊరేగించారు. అనంతరం గంగమ్మ తల్లికి జల హారతి నిర్వహించి ఏరువాకకు శ్రీకారం చుట్టి ప్రతి ఏటా ఇదే విధంగా వర్షాలు కురిసి చెరువులు నిండి పంటలు పండి రైతులు, ప్రజలు సిరిసంపదలతో జీవించాలని గంగమ్మ తల్లిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షుడు రేవన చౌడేశ్వర, ఎంపీపీ శ్యామలా కోటిరెడ్డి, సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, ఎంపీటీసీ అప్పిరెడ్డి, సింగల్ విండో మాజీ డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, రమణారెడ్డి, రెడ్డి శేఖర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, మణి, సాంబశివారెడ్డి, వసంత రెడ్డి, రాఘవరెడ్డి, ఆనందరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టీపీపీ కార్మిక నేత మృతి

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 7, ప్రభాతవార్త:



ఆర్టీపీపీలో కార్మికుల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన కార్మిక నాయకుడు మూలే పుల్లారెడ్డి ఆదివారం గుండెపోటుతో కన్నుమూశారని కుటుంబ సభ్యులు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి ఉద్యోగుల సంక్షేమం కోసం తన జీవితాన్నే అంకితం చేసిన ఆయన మరణవార్త ఆర్టీపీపీలో తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.శివయ్య, పుల్లారెడ్డి కుటుంబానికి సానుభూతి తెలిపారు. కార్మిక ఉద్యమంలో ఆయన చూపిన మార్గం ఉద్యోగులకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తుందని యూనియన్ ప్రతినిధులు తెలిపారు.

## కోటి సంతకాల సేకరణ

కలికిరి, డిసెంబరు 7, ప్రభాతవార్త:



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో కలికిరి మండలం గుట్టపాలెం పంచాయతీ ప్రథమ స్థానంలో నిలిచినట్లు పీలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, గుట్టపాలెం పంచాయతీ వైసీపీ అధ్యక్షుడు కంభం ద్వారకనాథ్‌రెడ్డి గుట్టపాలెం పంచాయతీలో వైసీపీ నాయకులు, కార్యకర్తలను అందరిని సమన్వయం చేసుకొని కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపటారు. ఆ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేసి పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేస్తోందని ప్రజలను చైతన్యపరచడం చురుకైన పాత్ర వహించారు. దీంతో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, కంభం ద్వారకనాథ్‌రెడ్డిని గుట్టపాలెం పంచాయతీ వైసీపీ నాయకులు, కార్యకర్తలను అభినందించారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కలికిరి, డిసెంబరు 7, ప్రభాతవార్త:

సైబర్ నేరాలపై గ్రామీణ ప్రాంత ప్రజలు, మహిళలు అప్రమత్తంగా ఉండాలని కలికిరి మండలం ఏఎస్సై నరసింహులు ప్రజలకు సూచించారు. ఆదివారం పత్తేగడ పంచాయతీ కొటాల గ్రామంలో సైబర్ నేరాలపై అదే విధంగా చోరీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ ఎవరైనా గ్రామాలకు కొత్త వ్యక్తులు వచ్చినా వారి మాయమాటలు వినకుండా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం కలికిరిలో హెల్మెట్ వాడకంపై ద్విచక్రవాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించాలని, అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు మధుబాబు, గ్రామస్థులు, వాహనదారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చెయ్యాలి

పీలేరు డిసెంబర్ 7 ప్రభాతవార్త:



పట్టణంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేయాలని అన్నమయ్య జిల్లా డివిఎంసి సభ్యుడు బోదీషా వలి ప్రభుత్వాన్ని కోరారు. పీలేరు ఇప్పటికే రెవెన్యూ డివిజన్‌గా అభివృద్ధి చెందుతున్నందున, స్థానిక విద్యార్థుల ఉన్నత విద్యా అవకాశాలను మరింతగా విస్తరించేందుకు స్టడీ సర్కిల్ అవసరమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీలేరు పరిసర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు పోటీ పరీక్షలకు అవసరమైన నాణ్యమైన కోచింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, ఇది పేద మరియు వెనుకబడిన వర్గాల కుటుంబాలకు భారం అవుతుందన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను పీలేరు కేంద్రంగా ఏర్పాటు చేయడం అత్యవసరమన్నారు. స్టడీ సర్కిల్ మంజూరైతే ఉచిత కోచింగ్, లైబ్రరీ సౌకర్యాలు, అధ్యయన గదులు వంటి వసతులు అందుబాటులోకి వచ్చి స్థానిక యువతకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు తీసుకుని అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను మంజూరు చేయాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.

## మండలం ఎస్సైగా దిలీప్ కుమార్

రామసముద్రం డిసెంబర్ 7 ప్రభాతవార్త



మండల ఎస్సైగా ఆదివారం దిలీప్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంతకుముందు తంబళ్లపల్లె నియోజకవర్గం ముదివేడు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించి రామసముద్రం ఎస్సైగా విధులు నిర్వహించిన రమేష్ బాబు రాయచోటి సైబర్ క్రైమ్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై దిలీప్ కుమార్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జూదం, అక్రమమద్యం, ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక ద్రుష్టి సాధిస్తామన్నారు. ప్రజలు తిరిగే ప్రదేశాల్లో అల్లరి మూకలవికృత చేష్టలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## క్రమశిక్షణ, నిజాయితీకి మారుపేరు క్రిష్ణారెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు కోర్టులో సీనియర్ న్యాయవాదిగా స్వర్గీయ ఎస్. క్రిష్ణారెడ్డి సేవలకు గుర్తుగా కోర్టులోని బార్ అసోసియేషన్‌లో ఆయన చిత్ర పటాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కృష్ణారెడ్డి నీతిగా, నిజాయితీగా 64 సంవత్సరాలు న్యాయవాదిగా సేవలందించడం ఆయన గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారు. సీనియర్ న్యాయవాది మెట్టుపల్లి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణారెడ్డి క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి ఎంతోమంది జూనియర్ న్యాయవాదులకు సలహాలు ఇచ్చి వారిని ప్రోత్సహించారన్నారు. అలాగే ఆయన మనవడు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆయన చిన్న చిన్న విషయాలలో సైతం సమయ పాలనను ఖచ్చితంగా పాటించేవారని, క్రీడల పట్ల ఆసక్తి కలిగి, ఇతరులకు సహాయం చేయడంలో ముందుండేవారన్నారు. ఇదే కార్యక్రమంలో మరో సీనియర్ న్యాయవాది గంగిరెడ్డి చిత్ర పటం ఆవిష్కరణ కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో ఇతర న్యాయ మూర్తులు,బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.రామ చంద్రారెడ్డి, సీనియర్ న్యాయవాదులు రఘునాథరెడ్డి, మార్తల సుధాకర్ రెడ్డి, గొర్రె శ్రీనివాసులు, శ్యామ్ సుందర్ రెడ్డి, ఇ.వి.సుధాకర్ రెడ్డి ,ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, సంస్కృతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు వంటేరు శ్రీనివాసుల రెడ్డి,పట్టణంలోని ప్రముఖ డాక్టర్లు కుటుంబ సభ్యులు,బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రత్యేక శిబిరం

మదనపల్లె, డిసెంబర్ 7 ప్రభాతవార్త :




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రూరల్ మండలంలోని అంకిశెట్టిపల్లెలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి సేగు రెడ్డప్పరెడ్డి ఆదివారం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. వాలంటీర్లచే అంకిశెట్టిపల్లె గ్రామ పంచాయితీలో వీధులను శుభ్రపరచి, పొడిచెత్త, తడిచెత్తను సేకరించి స్వచ్ఛాంద్ర, క్లీన్అండ్‌గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చెత్తను కంపోస్టు ఎరువుగా ఎలా తయారు చేయాలి అనే అంశంపై వాలంటీర్లను డంపింగ్‌యార్డు వరకు తీసుకెళ్ళి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సతీష్‌రెడ్డి, పంచాయితీ ఇన్‌చార్జ్ జంగాల రమణ, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆనంద్

మదనపల్లె, డిసెంబర్ 7 ప్రభాతవార్త :



రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శిగా బండి ఆనంద్‌ను రాష్ట్ర బిజెపి పార్టీ నియామకం చేసింది. బండి ఆనంద్ గతంలో ఆర్ఎస్ఎస్, బిజెపిలో 13సంవత్సరాలు, బిజెవైఎంలో జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేశారు. ఈయన 2019 ఎన్నికల్లో మదనపల్లె బిజెపి పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. ఇలా అంచెలంచెలుగా ఎదుగుతున్న బండి ఆనంద్‌కు పార్టీ గుర్తించి ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా బండి ఆనంద్ మాట్లాడుతూ ఈ బాధ్యత రావడానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మదవ్, ఓబిసి రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నాగోతు రమేష్‌నాయుడు, దయాకర్‌రెడ్డి, సాయి లోకేష్, పోతుగుంట రమేష్‌నాయుడులు ధన్యవాదాలు తెలిపారు. కష్టపడి పని చేసిన వారికి బిజెపిలో సముచిత స్థానం కలుగుతుందని తెలిపారు. అందరిని కలుపుకొని బిజెపి పార్టీ బలోపేతానికి పనిచేస్తానని తెలిపారు.

## నేషనల్ మీన్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలకు విశేష స్పందన

పులివెందుల డిసెంబర్ 7 ప్రభాతవార్త :

ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు విద్యను మధ్యలో వదిలే యకుండా కొనసాగిం చేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొం దించబడిన నేషనల్ మీన్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ స్కాలర్షిప్‌కు ప్రభుత్వ స్థానిక సంస్థల పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు. మ్యాట్ టెస్ట్ లో విద్యార్థుల ఆలోచనా శక్తి, తర్కం, విశ్లేషణ సామర్థ్యాన్ని పరీక్షిస్తారు. సాట్ లో గణితం, సైన్స్, సోషల్ వంటి 7వ తరగతి స్థాయి విద్యాభ్యాసంపై ప్రశ్నలు ఉంటాయి. ప్రతి విభాగంలో కనీస అర్హత మార్కులు సాధించాలి మరియు మొత్తం మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది. ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు నాలుగు సంవత్సరాల పాటు ఆర్థిక సహాయం అందించబడు తుంది. పులివెందులలో మొత్తం మూడు పరీక్షా కేంద్రాలు కేటాయించగా మొత్తం 594 మంది విద్యార్థులు నమోదుచేసుకోగా 587 మంది హాజరు అయ్యారు. అహోబిలాపురం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రం నందు 186 మందికి గాను 185 మంది హాజరు అవ్వగా అంకాలమ్మ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 216 మందికి గాను 214 మంది రవనప్ప సత్రం ప్రభుత్వ పాఠశాల నందు 192 మందికిగాను188 మంది హాజరు అయ్యారు.ఈ స్కాలర్షిప్ కేటాయింపు పూర్తిగా మెరిట్ మరియు రిజర్వేషన్ నిబంధనలు ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుంది. మొదట రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఒక నిర్దిష్ట సంఖ్యలో స్కాలర్షిప్ లను కేటాయిస్తుంది.ఆ తర్వాత ఈ స్కాలర్షిప్‌లు సామాజిక వర్గాల వారీగా (క్యాస్ట్ వైస్) ఈ విధంగా విభజించబడతాయి. గత సంవత్సరం వైఎస్ఆర్ జిల్లా నుంచి 162 మంది ఎన్నికయ్యారు.ఈ సంవత్స రం 170 నుంచి 180 మంది ఎంపిక అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 7 ప్రభాత వార్త

సూరత్‌లో నివాసం ఉంటున్న శివపురం వెంకటేశ్వర్ల కుటుంబ సౌజన్యంతో ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ రోటరీ కంటి ఆసుపత్రి దొంతు మురళీకృష్ణ టీచర్ల ఆధ్వర్యంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే నైట్ షెల్టర్ లోని నిరుపేదలకు, విద్యార్థి అనాధ శరణాలయంలోని విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ సూరత్‌లో నివాసం ఉంటున్న శివపురం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యుల సౌజన్యంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందమని సమాజం పట్ల వారికి ఉన్న బాధ్యత విశ్వసనీయత అభినందనీయమని ఇటువంటి సేవా మూర్తులను భావితరాలు మార్గదర్శకంగా తీసుకోవాలని వారిసేవా తత్పరతకు అభివందన తెలియజేస్తున్నామని, మా బాల్య మిత్రులు కసెట్టి చిన్న వెంకటసుబ్బయ్య ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అంత మురళీకృష్ణ ద్వారా ఇటువంటి సేవా కార్యక్రమంలో రోటరీ క్లబ్ రోటరీ కంటి ఆసుపత్రిని భాగస్వాములుగా చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని సేవే లక్ష్యం రోటరీ ధ్యేయం గా సమాజ సేవలో రొటేరియన్స్ ముందుంటారని ఇటువంటి కార్యానికి శ్రీకారం చుట్టిన శివపురం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు దీర్ఘాయుష్షు ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కసిటి హైస్కూల్ ఉపాధ్యాయులు ఆర్యవైశ్య సభ ఉద్యోగుల వర్గం సభ్యులు దొంతు మురళీకృష్ణ, రోటరీ క్లబ్ ఉపాధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, ట్రెజరర్ దొంతు బాలాజీ, రోటరీ ఐ హాస్పిటల్ ట్రెజరర్ టీ బాల సూర్యారావు,మిడ్ టౌన్ రోటరీ క్లబ్ సెక్రటరీ బివి రాజు, కొవ్వూరు అశోక్ రెడ్డి, బీసీ సమాఖ్య సభ్యులు రమేష్,రాజు,గోపాలకృష్ణ నైట్ షెల్టర్ నిర్వాహకులు దేవదాసు, సిబిఐటి కళాశాల నోవా రోటరాక్ట్ క్లబ్ సభ్యులు రాఘవ,చంద్రబాబు,మణికంఠ కార్తికేయ విద్యార్థి అనాధ శరణాలయం నిర్వాహకులు కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి, ప్రశాంతి అనాధ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సును ఢీకొన్న టిప్పర్ తప్పిన ప్రమాదం

ముద్దనూరు, డిసెంబర్ 07 ప్రభాతవార్త:

జమ్మలమడుగు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ముద్దనూరు నుంచి జమ్మలమడుగు 20 మంది ప్యాసింజర్లతో వెళుతుండగా ఆదివారం సాయంత్రం స్థానిక శివాలయము సమీపాన జమ్మలమడుగు వైపు నుంచి జిప్సం లోడుతో వస్తున్న టిప్పరు జమ్మలమడుగు ఘాట్ రోడ్డులో బ్రేక్ ఫైల్ అవ్వడంతో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొనగా ఆర్టీసీ బస్సు అద్దాలు పగిలి బండి ముందు భాగం డామేజ్ అయినట్లు ఆర్టీసీ డ్రైవర్ తెలిపారు. జిప్సం లోడుతో వస్తున్న టిప్పర్ బోల్తా పడింది ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న ప్యాసింజర్లకు మరియు టిప్పర్ డ్రైవర్ కు ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదని పెను ప్రమాదం తప్పిందని స్థానికులు అన్నారు ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని ప్రమాదానికి గల కారణాన్ని అడిగి తెలుసుకున్నారు.

## ప్రొద్దుటూరు టుటౌన్ ఎస్సైగా మహబూబ్ బాషా

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 7, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు టుటౌన్ ఎస్సైగా షేక్ మహబూబ్‌బాషా నియమితులయ్యారు. 2020 బ్యాచ్‌కు చెందిన ఆయన స్వస్థలం నంద్యాల టౌన్. బీటెక్ చదివారు. పీఎస్సైగా కర్నూలు జిల్లాలోని హోలగుండ పీఎస్‌లో 5 నెలలు పని చేశారు. తరువాత మొదటి పోస్టింగ్ కర్నూలు జిల్లాలోని ఆలూరు పోలీసు స్టేషన్‌లో పని చేస్తూ ఇటీవల కడప వీఆర్‌కు బదిలీ అయ్యారు. కడప నుంచి ప్రొద్దుటూరు టుటౌన్ పోలీసు స్టేషన్‌కు బదిలీపై వచ్చారు.

## సిఎస్ఆర్ కింద సౌర హీటర్ల అందజేత

రాజంపేట డిసెంబర్7 ప్రభాతవార్త




కెనరా బ్యాంక్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ( సిఎస్ఆర్) కార్యక్రమం కింద ఎల్లాయపల్లిలోని చిన్మయారణ్యం ఆశ్రమానికి 2 లక్షల విలువైన మూడు సౌర వాటర్ హీటర్లను ఆదివారం అందించింది. ఈ సౌర హీటర్లు ఆశ్రమంలో నివసిస్తున్న 52 మంది అనాథ పిల్లలు వనప్రస్థులకు ఉపయోగపడనున్నాయి. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ ముక్కావారిపల్లి మేనేజర్ మదాసు ప్రసాదు, చిన్మయారణ్యం ఆశ్రమ ఖజానా అధికారి ఎం. కె. రాజశేఖర్ రెడ్డి, అలాగే ఆశ్రమ స్వామిని శ్రేయానంద మాతాజీ, అకౌంటెంట్ జయకృష్ణ పాల్గొన్నారు.సామాజిక సేవలో భాగంగా సమాజ అభివృద్ధికి తోడ్పడడం తమ బాధ్యత అని కెనరా బ్యాంక్ ప్రతినిధులు ఈ సందర్భంగా తెలిపారు. సౌర హీటర్ల ఏర్పాటు ద్వారా ఆశ్రమంలోని పిల్లలు, వృద్ధులకు శుభ్రమైన, నిరంతరం వేడి నీటి సౌకర్యం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

## కోటి సంతకాల సేకరణ..

ములకలచెరువు, డిసెంబర్ 7 ప్రభాతవార్త.



మండల కేంద్రమైన ములకలచెరువులోని నాయిన చెరువు పల్లె రోడ్డులో ఆదివారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. తంబాలపల్లి ఎమ్మెల్యే ద్వారక నాద రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ కన్వీనర్ మాధవ రెడ్డి ఆధ్వర్యంలో కూటం ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ రద్దు పరచాలని ప్రతి ఒక్కరి దగ్గర సంతకాలను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి మోహన్ రెడ్డి, మండల అధ్యక్షురాలు సాయి లీలా ఉమా మహేష్, మండల బూత్ కమిటీ అధ్యక్షులు చాంద్ భాషా, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ బాషా, సర్పంచ్ శ్యామల రామనాథం, ఉపసర్పంచ్ ఆన్సర్ భాష, కార్యకర్తలు కిషోర్, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు,

## రూపాయి పతనం, ఇండిగో సంక్షోభం మోడీ ప్రభుత్వ వైఫల్యాలకు మచ్చుతునకలు

వేంపల్లి: డిసెంబర్ 07 ప్రభాతవార్త



రూపాయి పతనం, ఇండిగో సంక్షోభం, ఢిల్లీ కాలుష్యం మోడీ ప్రభుత్వ వైఫల్యాలకు మచ్చుతునకలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లిలో మీడియా సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా అంతర్జాతీయ మార్కెట్లో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పాతాళానికి పడిపోవడం శోచనీయమన్నారు. శనివారం నాటికి డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 90 రూపాయల 70 పైసలకు పడిపోయిందన్నారు. దీని ప్రభావం భారత్ దిగుమతి చేసుకునే అన్ని వస్తువుల మీద పడుతుంది. ప్రత్యేకించి పెట్రోలు, డీజిల్, గ్యాస్ తదితర చమురు ఉత్పత్తుల ధరలు రాబోవు రోజుల్లో విపరీతంగా పెరిగిపోతాయి. ఇండిగో విమాన సంక్షోభం మోడీ ప్రభుత్వ వైఫల్యానికి ఒక మచ్చుతునక. దేశీయ విమాన సర్వీసులో 70 శాతం ఇండిగో భాగస్వామ్యం ఉంటుంది. అటువంటి ఇండిగో సంస్థ గత ఐదు రోజులుగా దాదాపు దేశవ్యాప్తంగా 1000 విమానాలు రద్దు చేసింది. పర్యవసానంగా విమాన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినప్పటికీ ఈ సంక్షోభాన్ని కేంద్ర విమానయాన శాఖ మంత్రి, ప్రధానమంత్రి ,కేంద్ర ప్రభుత్వము పరిష్కరించలేకపోవడం వారి అసమర్థతకు నిదర్శనమని తులసిరెడ్డి విరుచుకుపడ్డారు.

## సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

వేంపల్లె: డిసెంబర్ 07 (ప్రభాత వార్త):



పేదల వైద్య, అత్యవసర అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయాన్ని శనివారం స్థానిక పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి మండల కన్వీనర్ సింగారెడ్డి రామముని రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతోందన్నారు. ప్రభుత్వ పరంగా పేద ప్రజలకు అండగా ఉండటంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి పట్టణ అధ్యక్షులు వేమ కుమార్, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, క్లస్టర్ ఇంచార్జి మహమ్మద్, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు యాసిన్, మండల ప్రధాకార్యదర్శి బాలకృష్ణ రెడ్డి, రమేష్, జబిబుల్ల, ఫయాజ్, మాబు షరీఫ్, భాస్కర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఫేస్ వాష్ అండ్ గో

కడప క్రైం, డిసెంబరు 7, ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు రహదారులపై ప్రమాదాలు జరగకుండా ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమం చేపట్టారు. జిల్లాలోని రహదారులపై బ్లాక్ స్పాట్స్‌గుర్తించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసు అధికారులు తమ సిబ్బందితో అర్ధరాత్రి దాటాక లారీలు, బస్సులు, వ్యాన్లు, కార్లు, తదితర వాహనాల డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపుతున్నారు. లారీలు, కార్లు, వ్యాన్లు, బస్సులు ఇతర వాహనాలు నడిపే సమయంలో తమ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని డ్రైవర్లకు పోలీసు అధికారులు సూచించారు.

## ప్రతిరోజూ ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**మదనపల్లె, డిసెంబర్ 7 ప్రభాతవార్త :**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిరోజూ ఇంటివద్ద ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ఆదివారం ఉదయం ఇంటి వద్ద నియోజకవర్గంలోని పలువురు వివిధ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు విన్నవించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం పట్టణంలోని ఆర్‌ఆర్‌వీధిలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. మదనపల్లె పట్టణ క్లాత్ మర్చంట్స్, రెడిమెడ్ అసోసియేషన్ సభ్యులు జేసిఎం కమ్యూనిటి హాలులో మదనపల్లె జిల్లా అయిన సందర్భంగా ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఆర్‌ఆర్‌వీధిలో వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. మదనపల్లెను జిల్లాగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్ళ గిరి, రాధాక్రిష్ణ, ఉప్పు రామచంద్ర, ఆంజినేయులు, నవీన్‌చౌదరి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోని సంక్షేమ పథకాలు



**లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 07 ప్రభాతవార్త**
కూటమి ప్రభుత్వంలోని పేదలందరికీ సాక్షమ పథకాలు అందుతున్నాయని అటవీ శాఖ డైరెక్టర్ ఎర్రగొల్ల రెడ్డయ్య మాజీ డిసిసి బ్యాంక్ చైర్మన్ రెడ్డి మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం కన్నుతుల గ్రామంలోని దేవలంపల్లిలో కార్యక్రమానికి హాజరై వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పెన్షన్లు సంక్షేమ పథకాలు, పక్కా గృహాలు మంజూరం మంజూరు చేయడం జరిగిందని అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి గ్రామంలో డ్రైనేజీ కాలువలు ఏర్పాటు ఏర్పాటు చేసేందుకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో చర్చించి ఏర్పాటు చేస్తామన్నరు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర, మావిళ్ళ గిరి బాబు,గిరి, మండ్ల వెంకటరమణ, దామ నారాయణ, కొత్తపల్లె నాగరాజ, జొన్న శ్రీనివాసులు, మండ్ల పవన్ కుమార్, మండ్ల వెంకటేష్, మహేంద్ర, రెడ్డిశివ, దాదీనేని పవన్ కుమార్ కొత్తపల్లె యోగాంజినేయులు, మణి, మావిళ్ళ మారుతి, అన్నయ్య, గంగరాజు, నియోజకవర్గ మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ ఆరిఫ్, పచ్చిపాల ధర్మారెడ్డి హాస్పిటల్ కమిటీ చైర్మన్ వెంకట్రామరాజు, బి వెంకట్రామ రాజు, మాజీ ఎంపిటిసి రాజేంద్ర రెడ్డి,పటాన్ సాదుల్లా, గోర, టైలర్, రవి ఆచారి, గురుమూర్తి,మాజీ డీలర్లు వెంకటేష్, రామయ్య, అశోక్, నసరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి




**బద్వేలు, డిసెంబర్ 7 ,ప్రభాతవార్త**
అర్హులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలనీ వీరారెడ్డి డిగ్రీ ఎన్‌ఎస్‌ఎస్‌పిఓ మహేష్ అన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 3 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ క్యాంపులో భాగంగా మూడవ రోజు బద్వేలు పట్టణంలోని తెలుగుగంగ కాలనీలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 మంది వాలంటీర్లు కాలనిలోని ప్రతి ఇంటికి వెళ్లి పేదలకు, మధ్య తరగతి కుటీంభికులకు వివిధ రకాలైన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన వృధాప్య పెన్షన్, అన్నదాత సుకీభవ, స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం, అన్న కాంటీన్, రేషన్, తల్లికి వందనం మొదలగునవి ఏ విధంగా పొందాలి, అవి పొందడానికి కావాల్సిన అర్హతలను వివరంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ సేవలో ఆర్మీ జవాన్ల త్యాగాలు వెలకట్టలేనివి

**బద్వేలు అర్బన్, డిసెంబర్ 7, ప్రభాత వార్త**
దేశం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయని ఆర్మీ జవాన్ల త్యాగాలు వెలకట్టలేనివని నాగభూషణం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పరిపాలన అధికారి సాయికృష్ణ అన్నారు. బద్వేలులోని నాగభూషణం డిగ్రీ కళాశాలలో ఆదివారం ఆర్మీ సాయుధ దళాల జెండా దినోత్సవం సందర్భంగా ఆర్మీజవాన్లను సన్మానించారు. సాయుధ దళాలకు చెందిన సైనికులు, అర్థ సైనిక దళాల్లో వీర మరణం పొందిన జవాన్ల కుటుంబ సభ్యుల కోసం ప్రజలలో అవగాహన పెంచి వారికి సహాయం అందించేందుకు గాను నిధులు సేకరించడ0 జరుగుతుందన్నారు. అనంతరం రామకృష్ణయ్య, శ్రీనివాసులు, పెంచలయ్య, క్రిష్టఫర్, వెంకటేష్, మాల్యాద్రి తదితర జవాన్లను కళాశాల యాజమాన్యం సన్మానించింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ ఏఎన్ లెఫ్టినెంట్ బాల ఓబులేసు, ఆధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత-పోలీసు శాఖ అగ్రప్రాధాన్యం

**ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 7, ప్రభాతవార్త:**
మహిళల భద్రతను అత్యంత ప్రాముఖ్యతగా పరిగణించిన జిల్లా పోలీసు శాఖ, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు గౌతమి ఇంజినీరింగ్ కాలేజీ పెద్దసెట్టిపల్లెలో మహిళారక్షణ, శక్తియాప్, సైబర్ భద్రత, అత్యవసర సేవలు వంటి కీలక అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమం ప్రొద్దుటూరు డీఎస్పీ పి.భావన నిర్వహించడం జరిగింది. మహిళల సంక్షోభంలో చిక్కుకునే ప్రతిసారి పోలీసు శాఖ వారి పక్కనే నిలబడే శక్తివంతమైన రక్షణ వ్యవస్థగా శక్తియాప్ మరియు 112 అత్యవసర సేవలు పనిచేస్తున్నాయని స్పష్టం చేశారు. ఎస్ఓఎస్ నొక్కిన క్షణంలోనే నియంత్రణ గదికి అలర్ట్ చేసి 10 నిమిషాల్లో పోలీసులు అక్కడికి చేరేలా సదుపాయం కఠినంగా అమలులో ఉందని తెలిపారు. ప్రొద్దుటూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహిళల హెల్ప్ లైన్ నంబర్లు రక్షణ ఆయుధాలని తెలిపారు. గతంలో లవ్ అనే వలలో చిక్కి అమ్మాయిలు వారి జీవితాలు నాశనం చేసుకున్నారు. కొంత మంది అమ్మాయిలు ప్రాణాలే కోల్పోయారని గతంలో జరిగిన కొన్ని సంఘటనలు ప్రస్తావించారు. ప్రమాదాలను ముందుగానే గుర్తించే పద్ధతులు, స్వీయరక్షణ టెక్నిక్స్ గురించి పటిష్టంగా వివరించారు. మహిళలను లక్ష్యంగా చేసుకొని పెరిగిపోతున్న సైబర్ మోసాలు, ఫేక్ లింకులు, యూపీఐ/ఓటీపీ ఫ్రాడ్స్, సోషల్ మీడియా వేధింపులు గురించి ప్రొద్దుటూరు రూరల్ ఎస్పై అరుణ్‌రెడ్డి తెలిపారు.

## కలసపాడు ఎస్ఐగా సుభాన్



**కలసపాడు, డిసెంబర్ 7 ప్రభాతవార్త :**
కలసపాడు పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఎస్ఐగా ఎం సుభాన్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎల్. తిమోతి పులివెందులకు బదిలీ కావడం జరిగింది. ఈ సందర్భంగా కలసపాడు ఎస్ఐ సుభాన్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ దేయంగా పనిచేస్తానని తెలిపారు, మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తానన్నారు.

# రెండవ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్ష





**ఒంటిమిట్ట డిసెంబర్ 07 ప్రభాతవార్త**
ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోనే ఉంచేందుకు మండల వాసులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష రూపంలో శాంతియుత పోరాటము రెండవ రోజు ఆదివారానికి ఉధృతమైందని చెప్పవచ్చు. ఈ సందర్భంగా మండల వాసులు గ్రామస్తులు స్థానిక హరిత హోటల్ లో సమావేశం కావడం జరిగింది. ఈ సందర్భంగా ఇరు మండలాల వాసులు నాయకులు ప్రసంగిస్తూ కడప జిల్లా కేంద్రానికి అత్యంత దగ్గరలో ఉన్న ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను దూర ప్రాంతమైన అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో కలపడంపై ప్రభుత్వంపై తీవ్రంగా ధ్వజమెత్తారు. కడప జిల్లాకు దగ్గరలో ఉన్న మండల వాసులను చిన్న చిన్న అవసరాల నిమిత్తం అన్నమయ్య జిల్లాలోకి పోవాలంటే ఎంత సమయం పడుతుందో ప్రభుత్వానికి తెలియదా ప్రజా యోగక్షేమాలు ఆలోచించే ప్రభుత్వమైతే ఇంతటి చర్యకు పాల్పడుతుందా అంటూ పలువురు మాట్లాడడం జరిగింది. జేఏసీ ఆధ్వర్యంలో ఒంటిమిట్ట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న నిరాహార దీక్ష తీవ్రతరం కాకపోతే ముందే ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకొని రెండు మండలాలను కడప జిల్లాలోనే ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. లేకపోతే నియోజకవర్గంగా ఉన్న రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రం చేయాలంటూ మొదటి డిమాండ్ గా పెట్టనున్నట్లు తెలిపారు. ఇందులో ఇరు మండలాల వాసులకు ఎటువంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇదేవిధంగా ఉంటే బుధవారం రోజు నిరాహార దీక్షతోపాటు, రహదారుల గుండా ర్యాలీ, రామాలయంలో ప్రత్యేక పూజలు, తాసిల్దార్ కు వినతి పత్రాలు, వంటావార్పు సామూహిక భోజనం మానవహారం చేపట్టనున్నట్లు, ఉపాధ్యాయులు, రైతన్నలు, యువకులు, మహిళలతో, విద్యార్థులతో ఐక్యతను చాటేందుకు సామూహిక భోజన కార్యక్రమాలు, అనంతరం వాహనాల్లో వెళ్లి కలెక్టర్ గారిని కలిసి అధికారికంగా వినతి పత్రాన్ని సమర్పించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరు మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## సేవలకు గుర్తింపు ..... వాసవి వనిత క్లబ్ సభ్యులకు అవార్డులు పంట



**బద్వేల్ అర్బన్ డిసెంబర్ 07 ప్రభాతవార్త :**
పట్టణంలో గత సంవత్సరం నుండి వాసవి వనిత క్లబ్ సభ్యులు పట్టణంలో పేద ఆర్యవైశ్యులకు అందిస్తున్న సేవలకు గుర్తింపు లభించింది, ఆదివారం బ్రహ్మంగారిమఠంలో బద్వేల్ వాసవి క్లబ్ వనితా క్లబ్ అవార్డుల పంట.జిల్లా గవర్నర్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో. వాసవి క్లబ్ వనిత క్లబ్ డిస్కాన్ ప్రోగ్రాం జరిగినది, ఈ కార్యక్రమంలో బద్వేల్ వాసవి క్లబ్,వనిత క్లబ్ సేవా కార్యక్రమాలు చేసిన ప్రతి ఒక్కరికి అవార్డులు రావడం జరిగినది, ఉత్తమ ఐఈసి ఆఫీసర్ అవార్డు కె,వి సుబ్బారావు అందుకోవడం జరిగింది, బద్వేల్ వాసవి క్లబ్ ఉత్తమ అధ్యక్షులుగా అనుముల శెట్టి సిద్దయ్య కి రెండు అవార్డులు రావడం జరిగినది. ఉత్తమ సెక్రెటరీ అవార్డు బచ్చు సందీప్. ఉత్తమ ట్రెజరర్ అవార్డు బైసాని సుమంత్. ఉత్తమ వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి. ఉత్తమ అవార్డు. ఉత్తమ ట్రెజరర్ ఉర్మి పద్మావతికి అవార్డు. ఉత్తమఐసి ఆఫీసర్ కొప్పురపు గురు ప్రసాద్ కు అవార్డు, అవార్డు. సరస్వతి పథకం అవార్డు చాటకొండు వెంకటసుబ్బయ్య. ఉత్తమ ఐసి ఆఫీసర్ అవార్డు ద్నోతంశెట్టి జయకుమార్. ఉత్తమ ఐసి ఆఫీసర్ అవార్డు కొండపల్లి సుభాష్ తో పాటు అందరికీ అవార్డులు రావడం జరిగినది, అవార్డులు అందుకున్న వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమలశెట్టి సిద్దయ్య వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మిలు మాట్లాడుతూ తాము అధ్యక్షులుగా ఉన్న సంవత్సరం రోజులపాటు పట్టణంలో అందరూ వైశ్యుల సహాయ సహకారాలతో అనేక సేవా కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టడం జరిగిందన్నారు తమ సేవలకు గుర్తింపు రావడం సంతోష్ కారమన్నారు, రాబోయే రోజుల్లో కూడా తమ వంతు సహాయ సహకారాలు అందజేయడమే కాకుండా పేద మధ్యతరగతి ఆర్యవైశ్యులకు అవసరమైన సేవలను అందించేందుకు తాము ఎప్పుడు అందుబాటులో ఉంటామన్నారు ఈ అవార్డు రావడం తమకు మరింత బాధ్యత పెంచిందన్నారు, ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ప్రజలకు ఆరోగ్యపరమైన మాంసమే అమ్మాలి

### గ్రామ పంచాయతీ ఈవో నాగభూషణ్ రెడ్డి... ఆమ్ ఆద్మీపార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా

**వేంపల్లె డిసెంబర్ 07 (ప్రభాత వార్త)**
వేంపల్లె పట్టణంలో గతమూడు ఆదివారాలుగా కల్తీమాంసం అమ్మకుండా మటన్ షాప్ యాజమాన్యాలపై ఉక్కుపాదం మోపుతున్న ఆమ్‌ఆద్మీపార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా వేంపల్లె గ్రామ పంచాయతీ ఈవో నాగభూషణ్ రెడ్డి తమ సిబ్బందితో తెల్లవారుజామున మూడుగంటల నుండే అనారోగ్యం బారిన పడిన మేకలు గొర్రెలను కోయకుండా మటన్ షాపులపైన పర్యవేక్షణపెట్టడం వంటిచర్యలు మంచి ఫలితాన్ని ఇస్తున్నాయి ఇందుకు కారణంగా ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యపరమైన మాంసం కొనుగోలు జరుగుతున్నాయని ఆరోగ్యంతో మెక్కా మాంసం 600.వందల రూపాయలు.ఆరోగ్యంతో ఉన్న పొట్టేళ్ల మేకపోతు మాంసం 800.వందల రూపాయలుగా అమ్మకాలు జరుతున్నాయనీ అలా కాకుండా మాంసం దుకాణదారులు కల్తీ విక్రయ్యాలు జరిపేతే సెక్షన్37 ప్రకారం కేసు నమోదు చేసి జైలుకిపంపుతామని ఇది ఒకరోజు చర్య కాదని నిరంతర చర్యలుగా కొన్నాసాగోతుందని అన్నారు మరియు ప్రజలుకూడా తాము కొనేప్రతి వస్తులను ఆడికి తెలుసుకొన్ని కొన్నుగోలు చేయాలని ప్రజలకు ఈఓ నాగభూషణ్ రెడ్డి ఆమ్ ఆద్మీ పార్టీ రహమతుల్లా సూచించారు... ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ శానిటైజేషన్ ఆఫీస్ అలాని, మేస్త్రి మల్లి, ఆప్ మండల సభ్యులు గౌస్,పీరు బాషా, తదితరులు పాల్గొన్నారు



## రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని నిరసన



**రైల్వేకోడూరు డిసెంబర్ 7 ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రంగా రా జంపేటను ప్రకటించాల ని రైల్వేకోడూరు సౌత్ ఆంధ్ర లుథరన్ చర్చి సంఘస్తులు ఆదివారం స్థానిక టోల్గేట్ వద్ద నిర సనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాయచోటి వద్దు రాజంపేట ముద్దు అంటూ నినాదాలు హోరెత్తించారు. రాజంపేట తోపాటు పరిసర ప్రాంతాలైన రైల్వేకోడూరు, ఇతర గ్రామాల క్రైస్తవులు భారీగా పాల్గొని రాజంపేట కేంద్రం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఏఎల్సి చర్చి చైర్మన్ పాలెం భాను మాట్లాడుతూ అన్ని రంగాలలో రాజం పేట అందరికీ ఆ మధ్య యోగంగా ఉన్నదని రాయచోటికి వెళ్లాలంటే పడికాపులు పడాల్సిందేనన్నారు. రాజంపేట అందరికీ అందుబాటులో ఉందని ఇప్ప టికైనా సంబంధిత పాలకవర్గాలు అధికారులు చొరవ చూపి రాజంపేటనే జిల్లా కేంద్రం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు పాస్టర్ ఇమ్మానుయేల్ బాబు, ప్రకాష్, చౌదవరం భాస్కర్, బి మిల్టన్, పి సుధాకర్, టి సల్మాన్, టి పుష్పరాజ్, వై రాజులు, ప్రదీప్, వేదుక సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

**జమ్మలమడుగు, డిసెంబరు 7, ప్రభాతవార్త:**
మండలంలోని ధర్మాపురం చెందిన పూజారి భరత్‌కుమార్ కుటుంబానికి రూ.50వేలు ఆర్థిక సాయం అందజేసి నట్లు బ్రాహ్మణ సంఘం గౌరవ సలహాదారులు కల్వటాల మురళీధరరావు తె లిపారు. నెల రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో గాయపడిన భరత్‌కుమార్ పేద బ్రాహ్మణ కుటుంబానికి చెందిన వ్యక్తి. ఆపరేషన్ తరువాత 6 నెలలు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు తెలపడంతో ఆర్థిక సాయం అందజేస్తున్నారు. ఇందులో భాగంగా ఇంద్రనాదశ్వర ఆర్య సేవట్రస్ట్ సభ్యులు సుబ్రమణ్యం మరియు రాజశేఖరంలు విషయం తెలుసుకొని రూ.50వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా బ్రాహ్మణ సంఘ కార్యదర్శి రామకృష్ణ, సహా య కార్యదర్శి నరసింహంలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల ముందర మటన్ షాపులు



**మైదుకూరు, డిసెంబర్ 07, ప్రభాతవార్త:**
కడప జిల్లా మైదుకూరు మున్సిపాలిటీ కడప రోడ్డు ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రతి ఆదివారం మాంసం విక్రయాల కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆదివారం ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు కావడంతో విచ్చలవిడిగా ప్రధాన రహదారులపై ఎలాంటి నిబంధనలు పాటించకుండా ప్రజల ఆరోగ్య విషయాలు పెడచెవి పెట్టకుండా ఓ పక్క చెత్త కుండీలు, మురికి కాలువలపై గత కొద్దిరోజులుగా మాంసం వికరయాలు చేస్తూ దుకాణాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు స్పందించే వారే లేరు. విచ్చలవిడిగా జంతువుల విక్రయశాలలు ఏర్పాటుచేసి సైట్ కాలువలపై నిరంతరం వ్యాపారాలు కొనసాగిస్తున్న అధికారుల స్పందన లేదు అంతేకాకుండా మాంసం విక్రయాల దుకాణాలకు రోడ్డుకు ట్రాఫిక్రోడ్డుపై అంతరాయం మరియు ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నట్లు పరిశుభ్రతను పాటించకుండా రోడ్డుపై ఏర్పాటు చేసిన మాంసం విక్రయ షాపులను తొలగించి అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## నేడు సభాభవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

**కడప, డిసెంబర్ 07 ప్రభాతవార్త**
ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నెంబర్ కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

## అయ్యప్పస్వామి కొండకు వెళ్లిన అయ్యప్పభక్తులు



**సిద్దవటం డిసెంబర్ 7 ప్రభాతవార్త**
సిద్ధవటం గ్రామంలో మాలదరించిన అయ్యప్పస్వామి భక్తులు అయ్యప్ప స్వామి కొండకు ఆదివారంరాత్రి తరలి వెళ్లారు ఈ సందర్భంగా మండల కేంద్రమైన సిద్ధవటం లో అయ్యప్ప స్వాముల గురుస్వామి అతికారి సుబ్బరాయుడు మాట్లాడుతూ కార్తీక మాసాలలో మాల ధరించిన అయ్యప్పస్వామి భక్తులుమండల పూజ అనంతరం తమమొక్కులు తీర్చుకోవడానికి కేరళరాష్ట్రంలోని అయ్యప్పస్వామి కొండకుతరలి వెళ్తున్నామని గ్రామంలో ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అయ్యప్పను వేడుకుని సిద్దవటం మండలాన్ని తిరిగి కడప జిల్లాలో విలీనం కొరకై శబరిమలైలో కొలువుతీరిన అయ్యప్పను వేడుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధాశ్రమానికీ బియ్యం పంపిణీ



**వేంపల్లె: డిసెంబర్:07: ప్రభాతవార్త**
స్థానిక మధర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ అనాధ వృద్ధాశ్రమానికీ బియ్యం పంపిణీ చేసినట్లు జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. ఆదివారం ఆశ్రమ నిర్వాహకుడు అల్ఫాన్స్ రెడ్డికీ 150 కేజీల బియ్యం బస్తాలు అందజేశారు. ఈ సందర్భంగా డా.రవిశంకర్ మాట్లాడుతూ శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్తున్న సందర్భంగా అనాధవృద్ధులకు బియ్యం పంపిణీ చేశామన్నారు. అలాగే సమాజంలోని నిరాశ్రయులు, అనాధల పట్ల ప్రేమ, ఆప్యాయత చూపడం అవసరమన్నారు. వీరి పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. మానవ సేవే మాధవ సేవగా భావించినప్పుడే సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించినట్లు అవుతుందన్నారు.

## పిఎం ఫసల్ భీమా గడువు పెంచాలి

**వేంపల్లె:డిసెంబర్ :07:(ప్రభాత వార్త)**



ప్రధాన మంత్రి ఫసల్ భీమా గడువు పెంచాలని వైఎస్ఆర్సీపి రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రబీలో జిల్లా వ్యాప్తంగా బుడ్డశనగ, మినుము, నువ్వులు, జొన్న, వేరుశెనగ పంటలను రైతులు అత్యధికంగా సాగు చేశారన్నారు. ఫసల్ భీమా ఈనెల 15వ తేదీ లోపు ప్రీమియం చెల్లించాలని అధికారులు తెలిపారన్నారు. అయితే రైతు సేవా కేంద్రాల వెళ్లినప్పుడు, సిబ్బంది షోయింగ్ సర్టిఫికేట్ ఇచ్చే దానికి తమకు అధికారులు చెప్పలేదన్నారు. కేవలం వారం రోజులు మాత్రమే ఫసల్ భీమాకీ గడువు ఉందని, జిల్లా వ్యాప్తంగా లక్షల్లో రైతులు అన్ని పంటలు వేశారన్నారు. దీనిపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వచ్చే నెల జనవరి 10 వరకు గడువు పెంచేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా గత ఏడాది రబీ సీజన్ పంట భీమా విడుదల చేయాలని రైతుల తరుపున డిమాండ్ చేశారు.

## కేసులు నమోదు చేయాలి




**బ్రహ్మంగారిమఠం డిసెంబర్ 07 ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని వికలాంగులకు చెందిన స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం చేసిన భూకబ్జాదారులపై కేసులు నమోదు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి జి.సునీల్ కుమార్ అధికారులను డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కమిటీ సభ్యులు గోవిందస్వామి తో కలిసి వారు మాట్లాడుతూ తాసిల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో 1428 సర్వే నంబర్ లో 15 సంవత్సరాల క్రితం వికలాంగులకు పట్టాల మంజూరు చేశారని వారి ఆర్థిక పరిస్థితి బాగా లేనందున కొంతమంది బేస్ మట్టాలకే పరిమితం అయ్యారని, తర్వాత నకిలీ రికార్డులు సృటించారని, మరొకరు కోర్టులో వేశారని, అందువల్ల ఎటువంటి నిర్మాణాలు చేపట్టలేదని దీనిని ఆదనుగా చూసుకుని శని, ఆదివారం నాడు కబ్జాదారులు యంత్రాలతో చదువు చేసి ఆక్రమించే ప్రయత్నం చేయటం దుర్మార్గమని కాళ్లు చేతులు, కండ్లు, లేని వికలాంగుల స్థలాల ఆక్రమించటం అన్యాయమని వారు పేర్కొన్నారు. వెంటనే రెవిన్యూ వారు భూకబ్జాదారుల మీద కేసును నమోదు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు హరి, సుబ్బమ్మ, అజయ్ లు పాల్గొన్నారు.

## బధిరుల ఉద్యోగుల నూతన కమిటీ..



**కడప కార్పొరేషన్ డిసెంబర్ 7 ప్రభాతవార్త:**
డాక్టర్ వై.ఎస్.ఆర్ ఇండోర్ స్టేడియం, క్రీడా ప్రాధికార సంస్థ, శంకరపురం కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ బధిరుల ఉద్యోగుల సంఘం కడప జిల్లా జనరల్ బాడి సమావేశం ఆదివారం జరిగింది. అనంతరం ఆఫీసు బేరర్ల ఎన్నికలు నిర్వహించారు. నూతన ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కడప జిల్లా గా అధ్యక్షులు ఎం.శివ నాగ సంతోష్, అసోసియేట్ అధ్యక్షులు ఎం.కొండయ్య రాజు, ఉపాధ్యక్షులు పి.రాజశేఖర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి డి.నరేంద్ర రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి టి. భూ ప్రకాష్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డి.జైహింద్ రెడ్డి, ట్రెజరర్ ఎస్.మహేష్, మహిళా కార్యదర్శి ఎ.రెడ్డమ్మ, మెంబరు లు ఎస్.షబానా, కె.వి.సుబ్బారెడ్డి, ఎస్.గయాసుద్దీన్ లను ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా జిల్లా ఎన్జీఓ అధ్యక్షులు శ్రీ బి. శ్రీనివాసులు, ఎన్జీఓ ఎలక్షన్ ఆఫీసర్ శ్రీ సి. సిద్దయ్య, అసోసియేట్ ఎలక్షన్ ఆఫీసర్ శ్రీ వి.కుమార్, ఎన్నికల పరిశీలకులు శ్రీ పి. నిత్యపూజయ, ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండిక్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎ. వెంకటరెడ్డ హాజరై కమిటీ సభ్యులను అభినందించారు.

## గవి మల్లేశ్వరుడికీ ఆరుద్ర నక్షత్ర పూజలు

**వేంపల్లె :డిసెంబర్ 07:(ప్రభాత వార్త)**
స్థానిక పాపాగ్నీ నది ఒడ్డున వెలసిన దుర్గా గవిమల్లేశ్వర స్వామికీ ఆరుద్ర నక్షత్రం పూజలు నిర్వహించారు. ఆదివారం అర్చకుడు దుర్భాక ప్రసాద్ శర్మ నేతృత్వంలో అభిషేకం తదితర విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ ఛైర్మన్ రాఘవేంద్ర ప్రసాద్ వెల్లడించారు. స్వామి వారిని ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించామన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశామన్నారు.